దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ


నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కెమెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ
UNICAM SYSTEMS
CP PLUS enhancing vision
Panasonic HIKVISION
Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05


| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 186 | ది. 27-9-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 186 | Date : 27-9-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |


# 15 నెలల్లో 4,71,574 ఉద్యోగాలు

## ఏపీ శాసన సభలో పెట్టుబడులు, ఉద్యోగాలు, లాజిస్టిక్స్ పై సీఎం చంద్రబాబు

- 10 ఎస్ఐపీబీల ద్వారా రూ. 6.23 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- లాజిస్టిక్స్ రంగమే రాష్ట్రానికి చోదక శక్తి
- మౌలిక సదుపాయాల కల్పనకు బ్లూ ప్రింట్
- ఏపీ బ్రాండును పునరుద్ధరించాం
- త్వరలో శ్రీశైల దేవస్థానానికి ప్రధాని మోదీ



**అమరావతి,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15 నెలల్లో కాలంలో 4,71,574 మందికి ఉద్యోగాలు కల్పించామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో కలిపి మొత్తంగా ఈ ఉద్యోగాలు కల్పించామని... 20 లక్షల ఉద్యోగాల కల్పన సాధన దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం చెప్పారు. శుక్రవారం అసెంబ్లీలో లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు కల్పించిన ఉద్యోగాల వివరాలతోపాటు... మౌళిక వసతుల కల్పన... లాజిస్టిక్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలను సీఎం వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."మెగా డీఎస్సీ ద్వారా 15941, వివిధ ప్రభుత్వ విభాగాల్లో మొత్తంగా కలిపి 9093, పోలీస్ శాఖలో 6100 మందికి ఉద్యోగాలు కల్పించాం. స్కిల్ డెవలప్మెంట్ - జాబ్ మేళాల ద్వారా 92,149 మందికి ఉద్యోగాలు వచ్చాయి. వర్క్ ఫ్రం హోం ద్వారా 5500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. మొత్తంగా ప్రైవేట్ రంగంలో మొత్తంగా 3,48,891 మందికి ఉద్యోగాలు కల్పించినట్టు చెప్పిన చంద్రబాబు. ప్రైవేట్ సెక్టారులో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, ఐటీ, ఎంఎస్ఎంఈలు, పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో మొత్తం 3.48 లక్షల కల్పించాం. తాము కల్పించిన ఉద్యోగాల వివరాలను కూడా పూర్తిగా ఆన్ లైన్లో అందుబాటులో ఉంచుతాం. ఎవరు ఎక్కడ, ఎప్పుడు ఉద్యోగం పొందారు, ఏ జాబ్ చేస్తున్నారు అనే సమస్త వివరాలను పోర్టల్ ద్వారా కూడా వెల్లడిస్తాం. గత పాలకులు ఐదేళ్ల కాలంలో కేవలం 13 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించారు. కూటమి అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే 10 రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశాలు జరిగాయి. తద్వారా రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 6.29 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే గత ప్రభుత్వం సాధించిన దానికంటే మూడు రెట్ల మేర పెట్టుబడులు సాధించాం. 125 ప్రాజెక్టుల్లో రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ కంపెనీ, భారత్ పెట్రోలియం, ఎల్జీ, ఐబీఎం, టీసీఎస్, గూగుల్, ఎన్టీపీసీ, రిలయన్స్ లాంటి ప్రతిష్టాత్మ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి." అని ముఖ్యమంత్రి ప్రకటించారు.

**లాజిస్టిక్స్ అభివృద్ధి కోసం బ్లూ ప్రింట్..** "లాజిస్టిక్స్ రంగం గురించి గతంలో ఎప్పుడూ ఈ స్థాయిలో మాట్లాడలేదు. భవిష్యత్తులో లాజిస్టిక్స్ కల్పనతో ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలి. భారత్ దేశంలో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షల కోట్లుగా ఉంది. జీడీపీ లో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉంది. రవాణా రంగంలో రహదారి ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉంది. లాజిస్టిక్స్ కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయం కూడా తగ్గుతుంది. ఇది ఉత్పత్తి దారులకు, వినియోగదారులకూ అందరికీ ప్రయోజనం చేకూరుస్తుంది. వస్తు రవాణా తూర్పు కోస్తా తీరంలో ఉన్న ఏపీ ఓ కీలకమైన ప్రాంతం. లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ ఎకో సిస్టంలో రైలు, రోడ్డు, జల రవాణాతో పాటు పైప్ లైన్ మార్గం కూడా కీలకంగా మారింది. పైప్ లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుకు ఆస్కారం ఉంది. మల్టీమోడల్ ట్రాన్స్ పోర్టు సిస్టం ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుంది. ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయి. లాజిస్టిక్స్ ఎకో సిస్టంలో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పని చేస్తాం." అని సీఎం వివరించారు.

**గుంతలు పూడ్చాం... జాతీయ రహదారులు అభివృద్ధి చేశాం..** "గత ప్రభుత్వ హయాంలో గుంతలు పడిన రోడ్లను మేం అధికారంలోకి

- 8లో

# తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి

- డీజీపీగా నియమిస్తూ ఉత్తర్వులు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకున్న శివధర్ రెడ్డి
- అక్టోబర్ 1న బాధ్యతలు స్వీకరించనున్న శివధర్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా విధులు నిర్వహిస్తున్న శివధర్ రెడ్డిని డీజీపీగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన అక్టోబర్ 1వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు. హైదరాబాద్‌లో జన్మించిన శివధర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ గ్రామానికి చెందినవారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్‌లోనే అభ్యసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేసి కొంతకాలం న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. అనంతరం సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. 1994లో ఆయన ఐపీఎస్ సర్వీసులో చేరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏఎస్పీగా పలు జిల్లాల్లో పనిచేశారు. 2014-16 మధ్య తెలంగాణ రాష్ట్రానికి మొదటి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2016లో నయీం ఎన్‌కౌంటర్ ఆపరేషన్ ఆయన హాయంలోనే జరిగినట్టు తెలుస్తోంది. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావోలో కూడా శివధర్ రెడ్డి పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్‌గా, డైరెక్టర్‌గా సేవలందించారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయన తిరిగి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియమితులయ్యారు.

# 'ఓజీ' విజయాన్ని పవన్ కల్యాణ్ ఆస్వాదించాలి: సీఎం చంద్రబాబు

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వైరల్ ఫీవర్
- నాలుగు రోజులుగా తీవ్ర జ్వరం, దగ్గుతో బాధ
- మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలింపు
- పవన్ త్వరగా కోలుకోవాలని సీఎం చంద్రబాబు ఆకాంక్ష
- ఆరోగ్యంతో పాటు ఓజీ విజయాన్ని ప్రస్తావించిన ముఖ్యమంత్రి
- బాక్సాఫీస్ వద్ద దూసుకెళుతున్న ఓజీ సినిమా



**అమరావతి, సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. గత నాలుగు రోజులుగా ఆయన వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారు. జ్వరంతో పాటు దగ్గు కూడా తీవ్రంగా ఉండటంతో, మెరుగైన వైద్యం కోసం ఆయన శుక్రవారం హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్లారు. ఈ విషయం తెలియగానే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి, పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తన స్పందనను తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఆయన తిరిగి పూర్తి ఆరోగ్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సేవలు అందించడంతో పాటు, సర్వత్రా ప్రశంసలు అందుకుంటున్న 'ఓజీ' సినిమా విజయాన్ని కూడా ఆస్వాదించాలని కోరుకుంటున్నాను" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# శ్రీ మహాలక్ష్మీదేవి అలంకృత దుర్గమ్మను దర్శించుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్



**విజయవాడ,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** దసరా శరన్నవరాత్రులలో అయిదో రోజు శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దర్శించుకున్నారు. రాష్ట్ర గవర్నర్ కు గవర్నర్ కార్యాలయ ఎక్స్ ఆఫీషియో కార్యదర్శి డా. ఎం.హరి జవహర్ లాల్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఈవో శీనా నాయక్ , ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తదితరులు స్వాగతం పలికారు. వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి, వేదాశీర్వచనం చేశారు. గవర్నర్ కు అధికారులు అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందచేశారు.

# అరాచక శక్తుల నుంచి అమ్మవారు రక్షించాలి

## -త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి



**విజయవాడ,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** అరాచక శక్తుల నుంచి దేశాన్ని రక్షించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి చెప్పారు. నవరాత్రులలో ఐదవరోజు శ్రీ మహాలక్ష్మి గా దర్శనమిస్తున్న అమ్మవారిని ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, కామినేని శ్రీనివాసులతో కలిసి ఆయన దర్శించుకున్నారు. అనంతరం గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ... రావణ సంహార కోసం శ్రీరాముడు తొమ్మిది రోజులపాటు పూజలు చేసినట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోది దేశంలోని శక్తి పీఠాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. గతవారం త్రిపుర రాష్ట్రంలోని త్రిపుర సుందరి దేవిని దర్శించుకున్నానని, ఈరోజు మహాలక్ష్మి అలంకారంలో అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. దేశ ప్రజలందరికీ ఆయురారోగ్య, ఐశ్వర్యాలను అమ్మవారు ప్రసాదించాలని ఆకాంక్షించారు. దసరా మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, దుర్గగుడి దేవస్థాన ఈవో కు అభినందనలు తెలిపారు. త్రిపుర గవర్నర్ ఎం. ఇంద్రసేనారెడ్డికి, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, కామినేని శ్రీనివాసులకు వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ ఈవో శీనా నాయక్ అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# డయేరియా,జిఇ వంటివి వ్యాప్తి కాకుండా కలక్టర్లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి:సిఎస్



**అమరావతి,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా జిఇ,డయేరియా వంటి సీజనల్ గా వచ్చే వ్యాధులు వ్యాప్తి కాకుండా జిల్లా కలక్టర్లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన సీజనల్ కండిషన్స్ అంశాలపై జిల్లా కలక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఎక్కడైనా డయేరియా,జిఇ వంటి కేసులు వస్తే వెంటనే ఆప్రాంతాలను పూర్తిగా కంటైన్మెంట్ చేసి వివిధ ఫుడ్ స్టాల్స్ ను పూర్తిగా నిలిపివేయడంతో పాటు మంచినీటి పైపు లైన్ల లీకేజీలను పూర్తిగా నియంత్రాంచాలని చెప్పారు. ఇటీవల విజయవాడ,గుంటూరు నగరాల్లో డయేరియా వ్యాప్తి చెంది స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అలాంటి సమయాల్లో అధికార యంత్రాంగం తక్షణం స్పందించి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతోపాటు ఫుడ్ స్టాల్స్ ను పూర్తిగా మూసివేయించాలని ఆదేశించారు. మంచినీటి పైపులైన్లు లీకేజీలు లేకుండా ఎప్పటి కప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా అన్ని చేతి పంపులను,బోర్ వెల్స్ ను ఎప్పటికప్పుడు తనిఖీ చేయడంతో పాటు నీటి నాణ్యత పరీక్షలు కూడా చేయించాలని చెప్పారు. ఏగ్రామం లేదా వార్డులో ఎక్కడైనా డయేరియా లేదా జిఇ కేసులు వస్తే వెంటనే తక్షణ చర్యలు తీసుకుని ఆయా ప్రాంతాలను పూర్తిగా కంటైన్మెంట్ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు.


## COURT NOTICE

IN THE COURT OF THE CIVIL JUDGE ( JUNIOR DIVISION) AT: VUYYURU.

I.A.NO. 277 / 2025
IN O.S. NO. 82 OF 2018.

Between:-
Jeebula Srinivasa Rao.
..........Petitioners / Plaintiffs
And.
1. Jeebula PanduRanga Rao (Died)
2. Jeebula Padma and 15 others.
...Respondents / Defendants.

To,
Saina Narayanamma (Nagamani) W/o Nageswara Rao, R/o Viswabarathi, 8th line, Angaluru Village,Gudlavalleru Mandal, Krishna District.
........... (Respondent No.16)

Please take notice that the petitioner/plaintiff herein filed petition under order 1 Rule 10 and 151 of C.P.C. in the above I.A.No.277/2025 against you and whereas the Hon'ble court issue order notice to you for your appearance in the above petition and same is posted the above petition on 29-10-2025 therefore make it convenient and appear in the above petition in person or through your advocate on 29-10-2025 at 10.30 A.M. sharp failing which Hon'ble Court instite exparty.

Hearing 29-10-2025.

**Pandraju Rambabu,**
Advocate.Vuyyuru.
Cell No. 9393524999.

Vuyyuru,
Date. 26-09-2025.


# పులికాట్ పరిసరాల్లో 10 వేల తాటిచెట్ల పెంపకం

## - శ్రీసిటీ-కోబెల్కో ఇండియా 15వ వార్షికోత్సవంలో శ్రీకారం



**తిరుపతి ,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** జపాన్ కు చెందిన కొబెల్కో గ్రూప్ అనుబంధ సంస్థలు కొబె స్టీల్ 120 వ వార్షికోత్సవం మరియు కోబెల్కో కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ శ్రీసిటీ ప్లాంట్ 15వ వార్షికోత్సవాన్ని గురువారం తమ శ్రీసిటీ పరిశ్రమ ఆవరణలో వేడుకగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో చెన్నైలోని జపాన్ కాన్సుల్ జనరల్ మునియో తకహషి, కాన్సుల్ నవోకో యుజావా, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, కోబెల్కో ఆగ్నేయాసియా మేనేజింగ్ డైరెక్టర్ కసమోరి, కోబెల్కో కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హయామా, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కోబెల్కో కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ ఇండియా ఆర్ద్రే ఫౌండేషన్‌తో కలిసి పెద్ద ఎత్తున చెట్ల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా శ్రీసిటీ మరియు పులికాట్ సరస్సు పరిసరాల్లో 10,000 తాటి మొక్కలను నాటడం లక్ష్యంగా నిర్దేశించుకుంది. వార్షికోత్సవం సందర్భంగా కోబెల్కో ప్రాంగణంలో పలువురు ప్రముఖులు మొక్కలు నాటడంతో దీనిని లాంఛనంగా ప్రారంభించారు. ఈ చొరవ సుస్థిరత, జీవవైవిధ్యం, పర్యావరణం పట్ల కోబెల్కో సంస్థ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. భారతదేశంలో కోబెల్కో బృందం సాధించిన విజయాలను అభినందిస్తూ ముఖ్య అతిథి మునియో తకహషి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక వృద్ధి, పర్యావరణ నిర్వహణపై దృష్టి సారిస్తూ ముందుకు సాగుతున్న కంపెనీ ప్రగతి ప్రయాణాన్ని ఆయన ప్రశంసించారు. కొబెల్కో ప్రగతిలో ఇదో మైలురాయిగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభివర్ణించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన కంపెనీ సిఎస్సార్ చొరవను, దాని పర్యావరణ దృష్టిని ప్రశంసించారు. శ్రీసిటీలో కేవలం పరిశ్రమలే కాదు, పర్యావరణ వ్యవస్థలను నిర్మిస్తామని ఉద్ఘాటించారు. చెట్ల పెంపకంపై స్పందిస్తూ, మన నిత్య జీవితంలో తాటి చెట్లకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఇది ఆంధ్రుల పాలిట కల్పవృక్షంగా వ్యాఖ్యానించారు. కొబెల్కో మొక్కల నాటే కార్యక్రమం 10 వేల నుంచి లక్షకు విస్తరించేలా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. శ్రీసిటీలో ఇతర జపనీస్ సంస్థలు కొబెల్కో స్ఫూర్తితో ఈ తరహా పర్యావరణహిత సిఎస్సార్ చర్యలకు చొరవ చూపాలని కోరారు. కోబెల్కో ఆగ్నేయాసియా మేనేజింగ్ డైరెక్టర్ కసమోరి మాట్లాడుతూ కొబెల్కో సంస్థకు సంబంధించి 2025 ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. ప్లాంటేషన్ చొరవను కొనియాడుతూ, ఇది ప్రపంచ సహకారం మరియు భాగస్వామ్య బాధ్యతకు సూచికగా నిలుస్తుందన్నారు. పర్యావరణ కోణంలో తాటి చెట్టు అత్యంత కీలకమైన వృక్ష సంపదగా ఆర్ద్రే ఫౌండేషన్ ట్రస్ట్ జేవియర్ బెనెడిక్ పేర్కొన్నారు. ప్రత్యేకించి వర్షాలు, ఈశాన్య ఋతుపవనాలపై ఇది విశేష సానుకూల ప్రభావం చూపుతుందన్నారు. దేశీయ సంపదైన ఈ మొక్కలను నాటేందుకు అందరూ ముందుకు రావాలని సూచించారు. భాగస్వామిగా తనకు ఈ మొక్కలు పెంచేందుకు అవకాశం కల్పించిన కొబెల్కో సంస్థకు, శ్రీసిటీకి ధన్యవాదాలు తెలిపారు.

# దేశ 'ఏరోస్పేస్ రాజధాని'గా తెలంగాణ

- రాష్ట్రంలో ఏరోస్పేస్ ఎకోసిస్టమ్ బలోపేతంపై మేధోమథనం
- పారిశ్రామికవేత్తలు, నిపుణుల సలహాలు, సూచనల స్వీకరణ
- ఏరోస్పేస్ ఎంఎస్ఎంఈ పార్క్, పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** తెలంగాణను దేశ 'ఏరోస్పేస్ రాజధాని'గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఫిక్కీ తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ కమిటీ సహకారంతో శుక్రవారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్రంలోని ప్రముఖ ఏరోస్పేస్ పారిశ్రామికవేత్తలు, నిపుణులతో ఆయన మేధోమథనం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏరోస్పేస్

- 8లో

## టి జె పి యస్ కళాశాల తెలుగు అధ్యాపకునికి జాతీయ ఉత్తమ అధ్యాపక పురస్కారం



**గుంటూరు, సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** స్థానిక తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమసుందరం( స్వయం ప్రతి పత్తి) కళాశాల లో తెలుగు అధ్యాపకునిగా మరియు శాఖాదిపతి గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జె వి సుధీర్ కుమార్ ఉత్తమ అధ్యాపక పురస్కారం అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. వీరు మాట్లాడుతూ శారదా ఎడ్యుకేషనల్ సొసైటి (హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం ) వారు నిన్న 25 వ తేది హైదరాబాద్ లో బిర్లా మందిర్ వేదికగా జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిధి ప్రొఫెసర్ ఇ పురుషోత్తం (వైస్ చైర్మన్, తెలంగాణ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్) చేతులమీదుగా పురస్కారం అందుకున్నట్లు చెప్పారు. డాక్టర్ సుధీర్ కుమార్ గత 15 సంవత్సరాల నుండి తెలుగు అధ్యాపకనిగా విధులు నిర్వహిస్తూ, మాతృ భాషలో సాహిత్య సేవ చేస్తున్నందుకు పురస్కారం ఇచ్చినట్లు తెలియచేశారు. పురస్కారం అందుకున్న సుధీర్ కుమార్ ని కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాం సుందర్, సెక్రటరీ & కరస్పాండంట్ కె వి బ్రహ్మం , పి జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి అభినందనలు తెలియచేశారు. పురస్కార గ్రహీత మాట్లాడుతూ మెరుగైన సమాజ నిర్మాణంలో అధ్యాపకుల పాత్ర కీలకం గా ఉంటుందని, అధ్యాపక వృత్తి లో ఉన్నటువంటి సంతృప్తి మరెక్కడా ఉండదని, ఈ పురస్కారం రావడం నాకు మరింత బాధ్యత పెంచిందని, పురస్కారాలు, పెద్దల అభినందనలు అధ్యాపకులలో నూతన ఉత్తేజాన్ని కలిగిస్తాయని, నన్ను పురస్కారానికి ఎంపిక చేసిన వారికి, నాకు అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదములు అని చెప్పారు.

## దేశ సరిహద్దులలో పనిచేసేందుకు స్త్రీలకు కూడా మంచి అవకాశాలు ఉన్నాయి -సుబేదార్ కుందన్ సింగ్

### -ఎన్.సి.సి ఆర్మీ వింగ్ కు ఎంపికైన 93 మంది యల్.బి.ఆర్.సి.ఈ విద్యార్థులు







**మైలవరం,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** దేశ సరిహద్దులలో పనిచేసేందుకు పురషులతో పాటు స్త్రీలకు కూడా మంచి అవకాశాలు ఉన్నాయని సుబేదార్ కుందన్ సింగ్ వెల్లడించారు.స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎన్ .సి.సి ఆర్మీ వింగ్ సెలెక్షన్స్ నిర్వహించారు.దేహ దారుఢ్యం, ప్రతిభ ఆధారంగా కళాశాలలో ప్రధమ సంవత్సరం (ఏ.వై:2025-26) చదువుతున్న 93 మంది విద్యార్థినులను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా సుబేదార్ కుందన్ సింగ్ మాట్లాడుతూ ఎన్ సి సి ద్వారా మంచి క్రమశిక్షణ, నిబద్ధత మరియు నడత అలవడతాయని, ఎన్ సి సి విభాగంలోకి ప్రతి ఒక్కరు చేరటానికి ముందుకు రావాలని కోరారు. ఎన్ సి సి విభాగంలో పొందే ఉపయోగాలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం 'సి' సర్టిఫికెట్ లో ఉతీర్ణులైన 54 మంది విద్యార్ధి నులకు(2022 బ్యాచ్) కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె. అప్పారావు చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందచేశారు.ఈ కార్యక్రమంలో ఆర్మీ ఆఫీసర్ హవీల్దార్ పి.వి.టి రెడ్డి ,జిసిఐ స్వరూపా, కళాశాల ఎన్ .సి.సి ఇంచార్జ్ ఆర్.పవిత్ర విద్యార్థినులు పాల్గొన్నారు.

## దేదీప్యమానంగా వెలుగొందుతున్న మహాలక్ష్మి దేవి అమ్మవారు



**విస్సన్నపేట,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ద్వారకా నగర్ లో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు శరన్నవరాత్రుల ఉత్సవ మహోత్సవలలో శుక్రవారం ఉదయం శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారుగా సాక్షాత్కరించారు. భక్తులు వందలాదిమంది అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

## మహాలక్ష్మి పూజలు నిర్వహించిన పద్మశాలీయ ఆడపడుచులు





**విస్సన్నపేట,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మూడు మరియు నాలుగు వార్డులలో పద్మశాలి స్ట్రీట్ నందు పద్మశాలీయ సామాజిక వర్గ ఆడపడుచులు మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. సంపద మరియు శ్రేయస్సు సమృద్ధిగా అందించాలని ఆర్థిక విజయాలు అందజేయాలని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని ప్రార్థించి ఆశీర్వాదాలు కోలుకున్నారు.

## శ్రీ సత్య సాయి సేవా సమితి ద్వారా పశువైద్య శిబిరాలు నిర్వహించడం హర్షనీయం-ధనేకుల

● చిన నందిగామ లో ఉచిత పశువైద్య శిబిరం







**జి.కొండూరు,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** శ్రీ సత్య సాయి సేవా సమితి సీతారాంపురం విజయవాడ వారి సౌజన్యంతో ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించడం హర్షనీయమని ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం చిననందిగామ గ్రామ సర్పంచ్ ధనేకుల శ్రీకాంత్ అన్నారు.శుక్రవారం గ్రామంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరన్ని సర్పంచ్ శ్రీకాంత్ శ్రీ సత్య సాయి సేవా సమితి గ్రామసేవల ఇంచార్జ్ పి జె ఆర్ గుప్తా తో కలిసి ప్రారంభించారు.అనంతరం సర్పంచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవా సమితి ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ సేవాదళ్ సభ్యులను అభినందించారు.ఉచిత పశువైద్య శిబిరంలో వెలగలేరు వెటర్నరీ డాక్టర్ డి.హరీష్ గేదలు మేకలు, గొర్రెలు, కోళ్ళు,పెంపుడు కుక్కలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.4 గర్భకోశ పరీక్షలు, 7 పశువులకు సూడి పరీక్షలు, 6 పశువులకు గర్భం పెరుగుదల పరీక్షలు, 4 పశువులకు నట్టల నివారణ , 55 కోళ్లకు మందులు,పెంపుడు కుక్కలకు ,280 గొర్రెలకు ,మేకలకు పరీక్షలు నిర్వహించి వాటికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాదంపాడు కన్వీనర్ ఏ గంగాధర్ రావు, గోపాల మిత్ర కె.సాంబశివరావు, సేవాదళ్ సభ్యులు జీవాల పెంపకం దారులు పాల్గొన్నారు.

## సానా చొరవతో శ్రీలంక జైలు నుండి నలుగురు మత్స్యకారులకు విముక్తి



**కాకినాడ,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** శ్రీలంక జాఫ్నా జైలులో 52 రోజులపాటు నిర్బంధంలో ఉన్న నలుగురు మత్స్యకారులు కే శ్రీను వెంకటేశ్వర్, కర్రీ నూకరాజు బుర్రయ్య, చందా నాగేశ్వర్ రావు, పంతాడి బ్రహ్మానందం జైలు నుంచి విడుదలై స్వదేశానికి చేరుకోనున్నారు. మత్స్యకారులు నాగపట్నం వెళ్లి ఒక పాత ట్రాలర్ పడవ కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా,నావిగేషన్ లోపం కారణంగా తెలియకుండానే శ్రీలంక జలాల్లోకి ప్రవేశించారు. దీనితో శ్రీలంక నేవీ గత ఆగస్టు 4న అదుపులోకి తీసుకొని జాఫ్నా జైలులో ఉంచింది. జాఫ్నాలోని కయిట్స్ సివిల్ కోర్టు సెప్టెంబర్ 12న వారి విడుదలకు ఆదేశాలు జారీ చేసి, పడవను కూడా తిరిగి ఇవ్వాలని ఆ కోర్టు ఆదేశించినా, అనుసంధాన లోపాలు, ప్రక్రియల ఆలస్యం కారణంగా వారి స్వదేశ ప్రవేశం ఈ నెల 25వ తేదీ వరకు వాయిదా పడింది. ఎంపీ సానా సతీష్ బాబు,ఏపీ భవన్ కమిషనర్ డా. ఆర్జా శ్రీకాంత్ శ్రీలంక కోస్ట్ గార్డ్ కమాండర్ దినేష్ జే తో ప్రత్యేక సమన్వయం జరిపి, కోర్టు నుంచి మళ్లీ స్పష్టమైన అనుమతులు పొందిన అనంతరం, మత్స్యకారులను సెప్టెంబర్ 26న మధ్యాహ్నం 2 గంటలకు విడుదల చెయ్యబోతున్నట్టుగా తెలిపారు. శ్రీలంక నౌకాదళం అంతర్జాతీయ సముద్ర సరిహద్దు రేఖ (IMBL) వరకు తీసుకువెళ్లి, భారత కోస్టు గార్డు అధికారులు రామేశ్వరంలోని మండపం బేస్ సమీపంలో సాయంత్రం 6 గంటలకు అధికారికంగా అప్పగించనున్నారని ఎంపీ సతీష్ ప్రకటనలో తెలిపారు.

## అందరూ ఆరోగ్యంగా ఉండాలనేది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం - వీరంకి వీరాస్వామిన్



**నందిగామ,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** మండలం పరిధిలోని కంచల గ్రామంలో "స్వస్తనారి స్వశక్త పరివార్" ఆరోగ్య శిబిరం కార్యక్రమాన్ని శుక్రవారం ఆరోగ్య సిబ్బందితో కలిసి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వీరాస్వామిన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబంలో మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం మొత్తం సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటుందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భావించి అన్ని రకాలుగా గ్రామాల్లో వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి ఉచితంగా వివిధ రకాల పరీక్షలు చేసి, ఉచితంగా మందులు సరఫరా చేస్తూ ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తుందని వీరాస్వామిన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రామిరెడ్డి సుబ్బారావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వల్లిపద్మ, అంగనవాడి సూపర్వైజర్ ఎం వెంకట్ రావమ్మ, ఎం ఎల్ హెచ్ పి కే స్వాతి, ఏ ఎన్ ఎం విజయకుమారి, ఆశా వర్కర్లు కనకం సత్యవతి, కస్తాల మరియసుందరి, అంగనవాడి ఉపాధ్యాయులు సిహెచ్ కృష్ణవేణి, రజిని, అనూష ,మరియు వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రులు



**తోట్లవల్లూరు,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి తోట్లవల్లూరు కనకదుర్గ కాలనీ వద్ద ఏర్పాటుచేసిన పూజా మండపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. వేద పండితుడు నాగు శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో దుర్గమ్మ తల్లిని దర్శించుకుని పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు .ఆయా కార్యక్రమాలను కమిటీ ప్రతినిధులు నక్కాఅంజయ్య, కొల్లా శ్రీనివాసరావు, వల్లూరి కిరణ్ కుమార్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

## కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం పుట్రేల మారెమ్మ తల్లి (మహాలక్ష్మి దేవి)



**విస్సన్నపేట, సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** స్థానిక మండలం లోని పుట్రేల గ్రామంలో కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం మారెమ్మ తల్లి అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో దర్శనం ఇవ్వడం జరిగిందని ఆలయ ఈవో వి డి డి ప్రసాద్ మీడియాకు తెలిపారు. భక్తులు విరివిగా పాల్గొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారన్నారు.

## రజక సమస్యలు పరిష్కరించాలి



**కాకినాడ,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో రజకులు అనేక సమస్యలు ఎదుర్కొంటారని వాటిని ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్ర రజక దారుల సంఘం తూర్పుగోదావరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.శుక్రవారం కాకినాడలోని సుందరయ్య భవన్లో వృత్తిదారుల సంఘం సమావేశం జిల్లా అధ్యక్షుడు కోనేటి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కోనేటి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో రజకుల పైన రజక మహిళల పైన అనేక రకాల దారులు జరుగుతున్నాయి వాటిని అరికట్టేందుకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు.రజకుల ఆస్తులు, ఖాళీ స్థలాలపై కబ్జాదారుల కన్ను పడిందని వాటికి రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రజక వృత్తిదారులకు దోబీ ఘాట్లు నిర్మించి ఉచితంగా విద్యుత్ని ఇవ్వాలన్నారు. రజక వృత్తిదారులకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తానన్న ప్రభుత్వ హామీని నిలుపుకోవాలని కోనేటి రాజు డిమాండు చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు వానపల్లి గంగాధరం, పేట అప్పారావు, పోలిపల్లి శీను,మద్ది కనకరాజు,బాబురావు, శోభన్ బాబు,నాగేష్, నాగేశ్వరరావు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన వాహనాలకు నేడు వేలంపాట

**మైలవరం,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** మైలవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన వాహనాలను 2025 సెప్టెంబర్ 27వ తేదీన బహిరంగ వేలంపాట పెడుతున్నట్లు ఎక్సైజ్ సీఐ జె.శ్రీనివాస్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ వారి ఆదేశాల మేరకు మెంటర్ వాహనముల తనిఖీ అధికారి(ఎంవిఐ) ఆధ్వర్యంలో అప్సెట్ ప్రైస్ నిర్ణయించి వేలం పాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మైలవరం ఎక్సైజ్ స్టేషన్ లోని 4 వాహనాలు గతంలో మూడు సార్లు వేలంకు రాగా సదరు వాహనములను కొనుటకు ఎవరూ ముందుకు రానందున వేలం అధికారి మరల వాహనముల వేలం పాటకు అనుమతినిచ్చినందున అదే నాలుగు వాహనములకు శనివారం వేలం వేయనున్నట్లు సిఐ తెలిపారు.ఆసక్తి గల వారు ఇతర వివరముల కొరకు స్థానిక కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.సదరు వేలంపాట ఏ కారణం చేతనైనను, మధ్యలో ఆపుటకు వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు వేలం వేయు అధికారికి పూర్తి హక్కులు ఉన్నాయని తెలిపారు.అలాగే జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు ఆదేశముల మేరకు మైలవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ లో 15 బెల్ట్ కేసులు , 13 బహిరంగ మద్యపాన (%శీజూవఅ ఎతీఱఅఅఱఅస్త్ర%) కేసులు, ఒక సుంకం చెల్లించని మద్యం కేసు (%చీఛీ ఱఖ్ ్రాూ×ణ%) వెరసి మొత్తం 29 కేసులు నమోదు చేయడంతో పాటు 30 మందిని అరెస్టు చేసి వారి నుంచి మొత్తం 45 లీటర్ల మద్యం మరియు ఒక బజాజ్ ప్లాటినా మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ జె.శ్రీనివాస్ వెల్లడించారు. మద్యం/ కల్లు నాణ్యత కోసం రసాయనిక పరీక్షల నిమిత్తం 17 నమూనాలు కల్లు సొసైటీ ల నుంచి మరియు 18 నమూనాలు మద్యం సీసాలు వైన్ షాప్ ల నుంచి సేకరించి లాబ్ కు పంపించడం జరిగిందని తెలిపారు. మైలవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అనధికారికంగా మద్యం విక్రయించరాదని మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేయరాదని అలా చేసిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని విజ్ఞప్తి చేశారు.

## కృత్తివెన్ను శివాలయంలో కాత్యాయని దేవిగా అమ్మ వారు



**కృత్తివెన్ను,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండల పరిధిలో ని శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి వారి దేవాలయం లో శ్రీ కాత్యాయని దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు ఉదయాన్నే భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

## పౌష్టికాహార ప్రాముఖ్యత అవగాహన ర్యాలీలు



**నందిగామ ,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహారమాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో సూపర్వైజర్లు వెంకట్రావమ్మ ,కరుణకుమారి, తారా బీలు అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు తల్లులకు పరిపూర్ణ ఆరోగ్యానికి ఆకుకూరలు కూరగాయలు పండ్లు చిరుధాన్యాల పోషకాహార విలువలపై తెలిపారు. వెయ్యి రోజుల కార్యక్రమంలో భాగంగా గర్భం దాల్చిన సమయం నుండి పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చేవరకు అంగనవాడి కేంద్రాల్లో ప్రభుత్వ అందజేస్తున్న పోషకాహార విలువలతో కూడిన కిట్ల అందజేత ఆరోగ్య సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు విషయాలను తెలిపారు. ఆయా గ్రామాలలో పౌష్టికాహార ప్రాముఖ్యత అవగాహన ర్యాలీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆరోగ్య కార్యకర్తలు ఆయా గ్రామాల నాయకులు తల్లులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే చేతులు మీదుగా ఉపాధ్యాయ నియామక పత్రాన్ని అందుకున్న తంబళ్లనారాయణ..



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** ఏపీ సచివాలయం ప్రాంగణం లో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య చేతులు మీదుగా ఉపాధ్యాయ నియామక పత్రం పెనుగంచిప్రోలు మండలం లో ని వెల్దుర్తి పాడు గ్రామం కు చెందిన తంబళ్ల నారాయణ అందుకున్నారు, పల్లెటూరు వెల్దుర్తిపాడు గ్రామానికి చెందిన తంబళ్ల నారాయణ ఉపాధ్యాయుడు కావాలని సంకల్పంతో చిన్ననాటి నుంచే ఎంతో కృషి చేసుకుంటున్న వ్యక్తి. కుటుంబ సమస్యల వల్ల, కుటుంబ పోషణ కోసం ప్రైవేట్ ఉపాధ్యాయులు గా మారి అటు కుటుంబాన్ని ఇటు తన కలను సహకారం చేసుకోవడం కోసం గత 10 సంవత్సరాలుగా కృషి చేస్తూ చివరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెగా డీఎస్సీలో ఉపాధ్యాయుడుగా ఎన్నిక అయి నేడు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా తన నియామక పత్రాన్ని అందుకున్నారు., ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల కలను సహకారం చేసుకోవటం ఎంతో సంతోషంగా ఉందని, అదేవిధంగా ఈ స్థాయిలో మెగా డీఎస్సీ నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ,నాలాగా ఎంతోమంది ఉపాధ్యాయులు అవ్వాలని అనుకుంటున్నా వారందరూ కూడా కష్టపడండి మనకు న్యాయం జరుగుతుందన్నారు.

## శ్రీ మహా లక్ష్మిదేవి గా దర్శనం ఇచ్చిన కనకదుర్గమ్మ



**పెనుగంచిప్రోలు, సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** శ్రీ దేవి శరన్నవరాత్రులు సందర్భంగా పెనుగంచిప్రోలు పడమర బజారు అంబేద్కర్ టౌన్ సెంటర్ దగ్గర శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మండపం నందు 5 వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం లో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని మండలం సమైఖ్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి, మాజీ అధ్యక్షురాలు కాకాని పద్మ,. కాకాని అలేఖ్య,. కళ్యాణ మిత్ర, యలమందల నాగలక్ష్మి.తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబును మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ



**కాకినాడ,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ,విజయవాడలోని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ, నారాయణ దంపతులు శుక్రవారం ఎంపీ సానా సతీష్ బాబును భేటీ అయ్యారు.తెలుగుదేశం పార్టీ అధినేత,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో చేరిన అనంతరం,ఎమ్మెల్సీ పద్మశ్రీ తొలిసారిగా రాజ్యసభ సభ్యులను కలవడం ,ఈ సందర్భంగా శ్రీలంక నావిక దళం ఆధీనంలో ఉన్న కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులను స్వదేశానికి రప్పించేందుకు కృషి చేసినందుకు ఎంపీ సానా సతీష్ బాబుకు ఎమ్మెల్సీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.అలాగే,కాకినాడ నగరాభివృద్ధి,స్థానిక సమస్యలు,భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎంపీ సానా సతీష్ బాబుతో చర్చించారు.

## హైడ్రా బాధితులకు అండగా నిలుస్తాం - ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 26, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ 125 గాజుల రామారం డివిజన్ బాలయ్య నగర్, గాలి పోచమ్మ బస్తీలలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యటించి ఇటీవల హైడ్రా అధికారులు కూల్చివేసిన ఇళ్లను, బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సర్వే నెంబర్ 307లో ఏళ్లకు ఏళ్లుగా నివాసం ఉంటున్న రెక్కాడితే గానీ డొక్కాడని పేదవాళ్లు ఉంటున్న నివాసాలను, పండుగ పూట అధికారులు కూల్చివేయడం దారుణమన్నారు. ఈ కూల్చివేతలపై త్వరలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి పూర్తి సమాచారం అందజేసి నిజమైన బాధితులకు అండగా ఉండి వారికి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా బస్తీల వాసులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 26 (వార్తాప్రభ)** : శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం వారు ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద, నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్, కె.యం.ప్రతాప్ విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ... శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో ఐదవ రోజున అన్నపూర్ణాదేవి అవతారం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు శ్రీ రామాంజనేయ యువజన సంఘం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**కామారెడ్డి,సెప్టెంబర్ 26(వార్తాప్రభ)** చిట్యాల చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా, కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ "చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక. ఆమె బానిసత్వాన్ని బద్దలుకొట్టి సమాజానికి చైతన్యం అందించిన వీరనారి" అని కొనియాడారు

## పట్టుదలతో గ్రూప్-1 సాధించిన ఖమ్మం యువతి

***డీపీఓగా ఎంపికైన ఇంజినీరింగ్, న్యాయశాస్త్ర పట్టభద్రురాలు బొప్పన అనుష***

***ఎల్ఎల్‌బీలో రెండు స్వర్ణ పతకాలు***



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26(వార్తాప్రభ):** ఖమ్మం యువతి బొప్పన అనుష పట్టుదలతో చదివి గ్రూప్ 1 సర్వీసులో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) పదవిని సాధించి రాష్ట్రానికి వన్నె తెచ్చారు. తాజాగా వెలువడిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) గ్రూప్-1 ఫలితాల్లో ఆమె ఈ అద్భుత విజయాన్ని సాధించారు.హైదరాబాద్: ఖమ్మం యువతి బొప్పన అనుష పట్టుదలకు ప్రతిభ తోడై ఉన్నత శిఖరాలను అధిరోహించారు. ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 112వ ర్యాంకు, మల్టీ జోన్-1 పరిధిలో 62వ ర్యాంకు సాధించి డీపీఓగా ఎంపికయ్యారు.ఈ విజయం ఆమె కఠోర శ్రమకు,అంకితభావానికి నిదర్శనం.

**విద్యా నేపథ్యం,కృషి** అనుష విద్యాభ్యాసం ఒక పట్టుదలతో కూడిన ప్రయాణం. ఆమె తొలుత బీటెక్ (కంప్యూటర్ సైన్స్) పూర్తి చేశారు.అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ (న్యాయశాస్త్రం) అభ్యసించి,అసాధారణ ప్రతిభను ప్రదర్శించారు.అందులో ఆమె ఏకంగా రెండు స్వర్ణ పతకాలను (గోల్డ్ మెడల్స్) అందుకున్నారు. ఈ విజయాల స్ఫూర్తితోనే గ్రూప్-1 పరీక్షలకు సిద్ధమై,తొలి ప్రయత్నంలోనే ఉన్నత ర్యాంకు సాధించారు.సివిల్స్, గ్రూప్స్ పరీక్షలకు అంకితభావంతో చదివిన అనుష విజయంపై ఆమె కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.కాగా అంజనాద్రి రెసిడెన్సీ, వెంకట రమణ కాలనీ, గోకుల్ ప్లాట్స్,కూకట్‌పల్లి, హైదరాబాద్ లో నివాసం ఉంటున్న అనుష తల్లిదండ్రులు బొప్పన చంద్రశేఖర్ రావు,బొప్పన పద్మావతి,ఆమె భర్త ఎం. సంతోష్‌లు తమ సంతోషాన్ని పంచుకున్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ!!

● సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక ● బానిసత్వాన్ని బద్దలు కొట్టిన వీరనారి
● రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ కొనియాడారు. ఈ మేరకు శుక్రవారం సిపి కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికిపూలమాల వేసి నివాళులు అర్పించారు సీపీ. అనంతరం సిపి ఆమె సేవలను కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని, బానిసత్వాన్ని బద్దలు కొట్టి సమాజానికి చైతన్యాన్ని అందించిన వీరనారి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, పీవో శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు భీమేష్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి, సిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు!!

● రెండు నెలలకే తేలిన కంకర ● సీసీ రోడ్లలో లోపించిన నాణ్యత ● ఎమ్మెల్యే ఖ్యాతికి సొట్ట పెడుతున్న కాంట్రాక్టర్లు ● ఆదర్శ రామగుండం కలకు అవినీతి కాంట్రాక్టర్ల కలంకం కంపు కంపు






**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు చేస్తున్నారు కొందరు కాంట్రాక్టర్లు. రామగుండం నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్న ఎమ్మెల్యే కలలకు కళంకం తీసుకువచ్చే విధంగా అభివృద్ధి పనుల నిర్మాణం కొనసాగిస్తున్నారు కాంట్రాక్టర్లు. రామగుండం నగరపాలక సంస్థకు తలమానికమైన లక్ష్మీ నగర్ ప్రాంతంలో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లలో నాణ్యత లోపించి నిర్మించిన కేవలం రెండు నెలల కాలంలోనే కంకర తేలి నాణ్యత ప్రమాణాల లోగుట్టును బహిర్గతం చేస్తున్నవి. పనులు ప్రారంభించే సమయంలో ఎమ్మెల్యే ప్రతీసారి సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచనలు చేస్తూ, కొన్నిసార్లు స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తూ చెబుతున్నప్పటికీ సంబంధిత టేకేదారులు ఎమ్మెల్యే సూచనలను పెడచెవిన పెడుతున్నట్లుగా కనిపిస్తున్న పనుల నిర్మాణం పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. ప్రజా అవసరాల మేర నాణ్యతలో రాజీపడేది లేదని బల్లగుద్ది మరి చెబుతున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఖ్యాతికి ఇలాంటి కొందరు అవినీతి కాంట్రాక్టర్ల వలన సొట్టపడుతున్నట్లుగా నాయకులు, తన అభిమానులు ఆవేదన చెందుతున్నారు. లక్ష్మీ నగర్ లో నిర్మించిన రోడ్డుపై కంకర తేలడంపై రామగుండం ఎమ్మెల్యే సదరు కాంట్రాక్టర్లకు క్లాస్ పీకి తేలిన కంకర కనిపించకుండా చర్యలు తీసుకోవాలని లక్ష్మీ నగర్ లోని పలువురు షాపు యజమానులు, ప్రజలు కోరుతున్నారు.

# బెంగళూరు బేకరీ లో తినుబండారాలలో పురుగులు

● ఒక్కసారిగా కంగుతిన్న వినియోగదారులు ● తనిఖీ నిర్వహించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు






**జగద్గిరిగుట్ట సెప్టెంబర్ 26, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జగద్గిరిగుట్టలో 'బెంగళూరు బేకరీ స్నాక్స్ షాప్' వద్ద వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ బేకరీలో విక్రయానికి ఉంచిన కేక్‌లో పురుగులు ఉన్నట్లు బయటపడింది. స్థానికులు కొనుగోలు చేసిన కేక్ ముక్కలో పురుగులు ఉండటాన్ని గమనించి ఆశ్చర్యానికి గురయ్యారు. ఆహార పదార్థాల నాణ్యతను నిర్లక్ష్యం చేస్తూ ఈ తరహా వస్తువులను విక్రయించడం ప్రజారోగ్యానికి హానికరం అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని గమనించిన వినియోగదారులు వెంటనే సంబంధిత అధికారులను సమాచారమిచ్చారు. ఫుడ్ సేఫ్టీ ఇన్స్‌పెక్టర్‌కు ఫోన్ ద్వారా కంప్లైంట్ నమోదు చేశారు. దాంతో, ఫుడ్ ఇన్స్పెక్టర్ సంఘటన ప్రదేశానికి చేరుకుని కేక్ నమూనాలను సేకరించారు. నాణ్యత పరీక్షల కోసం వాటిని పంపించే అవకాశం ఉంది. ఈ కేసులో బేకరీ నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా తగిన చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశముందని అధికార వర్గాలు తెలిపాయి.ప్రజలు ఇలాంటి ఘటనల దృష్ట్యా జాగ్రత్తగా ఉండాలని, నాణ్యత లేని ఆహార పదార్థాలు అమ్మినట్లయితే వెంటనే ఫుడ్ సేఫ్టీ విభాగానికి ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు.

# మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**ఘన నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్, కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీష్ గౌడ్ తదితర నేతలు**







**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 26 (వార్తాప్రభ):** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఓల్డ్ హాఫిజ్ పేట్ రజక సంఘం ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫిజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఖాయిదమ్మ కుంట చెరువు వద్ద,చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు..ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు మాట్లాడుతూ ..సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి,మహిళా చైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక అని అన్నారు.భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను,పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత అని కొనియాడారు.తెలంగాణ ప్రజలందరికీ ఆదర్శమని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్,కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్,స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌతమ్ గౌడ్,సంజీవరెడ్డి,యాదగిరి గౌడ్,వెంకటేష్ గౌడ్,నరేందర్ గౌడ్,దాత్రి గౌడ్,రామకృష్ణ గౌడ్,ఆనంద్ గౌడ్,అనిల్ కుమార్ యాదవ్,జమీర్,సత్తార్,బిజెపి పార్టీ నాయకులు మహేష్ యాదవ్,జితేందర్,శ్రీధర్,ఎంసిపిఐ పార్టీ నాయకులు రమేష్,ఓల్డ్ హాఫీజ్ పెట్ రజక సంఘం సభ్యులు,మహిళలు,పిల్లలు,స్థానిక వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 25 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ తుల్జభవాని అమ్మవారి ఆలయం మరియు చందానగర్ లోని పలు అమ్మవారి మండపాలను దసరా నవరాత్రుల పర్వదిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రజలందరికీ సుఖశాంతులను ఆయురారోగ్యాలను అందించాలని వేడుకున్నట్లుగా తెలియజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎంతో ప్రసిద్ధి చెందిన తుల్జాభవాని అమ్మవారి ఆలయ పునరుద్ధీకరణ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని అతి త్వరలో చేపట్టబోతున్నామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్,అధ్యక్షులు వీరేశం గౌడ్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, ప్రవీణ్, శ్రీనివాస్ యాదవ్,వార్డ్ మెంబర్ కవిత గోపాల్ కృష్ణ, వార్డ్ మెంబెర్ రాము,తుల్జభవాని టెంపుల్ ఈఓ సత్య చంద్ర రెడ్డి, పవన్ గుప్త,పాండు,ఎస్ ఎల్ వి డి సి రవి యాదవ్,కృష్ణ, నటరాజ్,కిరణ్ యాదవ్,శేఖర్, సంపత్,మల్లేష్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి,శ్రీనాథ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ప్రజావాణిలో 102 దరఖాస్తులు

● భారీ వర్షం కురుస్తున్నా.. తరలి వచ్చిన ప్రజలు
● దరఖాస్తులు స్వీకరించిన చిన్నారెడ్డి



**హైదరాబాద్ : సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 102 దరఖాస్తులు అందాయి.భారీ వర్షం కురుస్తున్నప్పటికి సీఎం ప్రజావాణిపై భరోసాతో ప్రజా భవన్ కు వచ్చి ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు అందజేశారు. వర్షంలో ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రజా భవన్ మెయిన్ గేట్ నుంచి ప్రజావాణి వరకు బ్యాటరీ వెహికల్ లో సిబ్బంది తరలించారు.పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 34, రెవెన్యూ శాఖకు సంబంధించి 21, ఇందిరమ్మ ఇండ్ల కోసం 26, ప్రవాసి ప్రజావాణికి 01 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 20 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారుసీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

## మంచి వ్యక్తిత్వం గల జర్నలిస్ట్ మండే సురేష్

**ఆయన మరణం బాదాకరం, జోహార్లు అర్పించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ ) నాయకులు**





**హైదరాబాద్ : సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మల్కాజిగిరి నియోజక వర్గం పరిధిలో గత రెండు దశాబ్దాలకు పైగా వివిధ పత్రికల్లో పని చేస్తూ సామాజిక ఆర్థిక దోపిడీ వివక్షత పట్ల తన వాదనలు వినిపించే సీనియర్ జర్నలిస్ట్ మండే సురేష్ ఇక లేరు. గత కొంత కాలంగా ఆరోగ్య సమస్యలతో పోరాడుతూ గురువారం గుండె పోటు కారణంగా మరణించారు. వారి మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు దిగ్ర్భాంతి వ్యక్తం చేస్తూ శుక్రవారం ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి జోహార్లు అర్పించారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్ కె సలీమ సురేష్ కుటుంబానికి దైర్యం చెప్పారు. వారితో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు హరి ప్రసాద్, మల్లేష్ గౌడ్, సత్య, సుధాకర్, సురేష్ తదితరులు ఉన్నారు.

# ఎడిటోరియల్

## మాస్ ఇండెక్స్‌లో బాబు వర్సెస్ జగన్.. !

ఏపీ సీఎం చంద్రబాబు అంటేనే సాంకేతికతకు పెద్దపీట వేస్తారన్న పేరుంది. పాలనలోనూ.. పార్టీలోనూ ఆయన ఇదే పంథాను కొనసాగిస్తున్నారు. ఏ విషయాన్నయినా ఆయన ఐటీకి ముడిపెడుతుంటారు. ఇలా నే తాజాగా తన పాలనను మరింతగా ఐటీతో ముడిపెట్టేందుకు రెడీ అయ్యారు. క్వాంటం కంప్యూటర్స్ ద్వారా మరింతగా పాలనను ప్రజలకు చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే.. ఇది పాలన పరంగా సక్సెస్ అయినా.. ప్రజల వరకు ఎంత వరకు ఇది.. సంతృప్తి ఇస్తుందన్నది చూడాలి. ఇంతగా ఐటీని నమ్ముకుని ముందుకు సాగుతూ.. విజన్ 2047 మంత్రాన్ని జపిస్తున్నప్పటికీ.. చంద్రబాబు సహా ప్రభుత్వానికి జగన్ బెంగ పట్టుకుందన్నది వాస్తవం. దీనికి ప్రధాన కారణం.. జగన్ మాస్ ఇమేజ్. దీనిని తగ్గించేందుకు సూపర్ సిక్స్ ను ఆయుధంగా చేసుకోవాలని చంద్రబాబు భావించారు. అందుకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ.. ఆయన ఈ పథకాలను అమలు చేస్తున్నారు. అయినప్పటికీ.. జగన్ మాస్ ఇండెక్స్ ముందు.. చంద్రబాబుమాస్ ఇండెక్స్ పుంజుకోలేకపోతోందన్నది వాస్తవం.చంద్రబాబు తరచుగా తన పనితీరును తాను అంచనా వేసుకుంటారు. ఈ క్రమంలో మాస్ ఇండెక్స్‌ను కొలుచుకు న్నప్పుడు.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మాస్ జనాభాలో చంద్రబాబు పట్ల సంతృప్తి 25 శాతం కూడా దాటలేదన్నది సీఎంవో వర్గాలు చెబుతున్నమాట. ఇదేసమయంలో జగన్ మాస్ ఇమేజ్ పుంజుకుంది. అయితే.. పవన్ కల్యాణ్ రూపంలో చంద్రబాబుకు ఈ మాస్ ఇమేజ్ కలిసి వస్తోంది. ఇదే కూటమి కలిసి ఉండేందుకు ప్రధానంగా దండలో దారంగా మారిందన్న వాదన కూడా ఉంది.ఈ పరిణామాలను అంచనా వేసుకున్న చంద్రబాబు.. విజన్‌తో పాటు మాస్‌కు చేరువ కావాలన్న ప్రయత్నాలు.. మరింత పెంచుకోవాలని భావిస్తున్నారు. అందుకే ఇటీవల ఆయన రైతుల పక్షపాతినని తనను తాను ప్రొజెక్టు చేసుకునే వ్యాఖ్యలు చేశారు. అయితే.. క్షేత్రస్థాయిలో తమ సమస్యలు పరిష్కరించుకుండా .. మాటలకే పరిమితం కావడం పట్ల అన్నదాతలు.. ఒకింత ఫీలవుతున్నారన్నది వాస్తవం. అదేసమయంలో ఇతర మాస్ జనాలు కూడా చంద్రబాబును పెద్దగా ఓన్ చేసుకోలేక పోతున్నారు.దీనిని అధిగమించేం దుకు ఇప్పుడున్న మార్గం.. అన్న క్యాంటీన్లను మరింత బలోపేతం చేయడం. దీనిపైనే ఇప్పుడు ప్రభుత్వం ఫోకస్ పెంచినట్టు తెలుస్తోంది. ఏదేమైనా.. మాస్ ఇండెక్స్‌లో జగన్ దూకుడు కలవరపెడుతున్న మాట వాస్తవమేనని పార్టీ నాయకులు కూడా చెబుతున్నారు.

## గొల్లపూడి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాట్లు సమీక్షించిన ఎంపీ కేశినేని శివనాథ్..

*వాతావరణం అనుకూలిస్తే బాలకృష్ణ చేతుల మీదుగా 27న ఘనంగా ప్రారంభం*

*ఓజి సినిమా విజయోత్సవ సభ, కాంతారా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహణకు సన్నాహం..*

*వివరాలు వెల్లడించిన ఎంపీ కేశినేని శివనాథ్.*



విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ ఉత్సవ్ లో భాగంగా జరుగుతున్న ఎగ్జిబిషన్‌కు అద్భుతమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. గొల్లపూడి ఎగ్జిబిషన్ మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి అంశంలోనూ సక్రమమైన సదుపాయాలు కల్పించాలని అధికారులు, నిర్వాహకులను ఆదేశించారు.వర్షం అనుకూలిస్తే ఈనెల 27న హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌ను సందర్శించే ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ సూచించారు. పార్కింగ్ సదుపాయాలను విస్తృతంగా కల్పించాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు.వర్షాల హెచ్చరికల నేపథ్యంలో మైదానంలో డ్రైనేజ్ వ్యవస్థ, షెల్టర్ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఎంపీ ఆదేశించారు. అలాగే ఎగ్జిబిషన్‌లో ప్రజల వినోదం కోసం ప్రదర్శన స్టాళ్లు, ఫుడ్ స్టాళ్లు, ప్రత్యేక ఆకర్షణలు సిద్ధం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లు సమీక్షించిన ఎంపీ, మరిన్ని మెరుగులు దిద్దాలని సూచించారు. విజయవాడ ప్రజలకు ఈ ఎగ్జిబిషన్ ఒక కొత్త అనుభూతిని అందించడానికి తాము కృషి చేస్తున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.అంతా అనుకున్నట్లు జరిగితే గొల్లపూడి ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుంచి ఓజి సినిమా విజయోత్సవ సభ నిర్వహించాలని భావిస్తున్నామని, ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని ఎంపీ తెలిపారు. అక్టోబర్ 2న రిలీజ్ కానున్న కాంతారా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఈనెల 30న ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించాలని భావిస్తున్నట్లు ఎంపీ వివరించారు. రానున్న రోజుల్లో విజయవాడ ఉత్సవ్ నగర వాసులకు మరింత కనువిందు చేయనుందని ఎంపీ స్పష్టం చేశారు. విజయవాడ దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని, ఈ ఏడాది ఉత్సవాలకు భక్తుల తాకిడి బాగా పెరిగిందని ఎంపీ తెలిపారు. సహజంగా మూల నక్షత్రం రోజున భక్తులు పోటెత్తుతారని, అలాంటిది గురువారం ఒక రోజే లక్షన్నర మంది అమ్మవారిని దర్శించుకున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో భక్తులు మరింత పెరిగే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించినట్లు ఎంపీ వెల్లడించారు.

## విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి క్యాంప్ కార్యాలయంలో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి



విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)త్రిపుర గవర్నర్ ఇంద్రసేన రెడ్డి కు మాజీ కేంద్ర మంత్రి వర్యులు, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆత్మీయ స్వాగతం పలికారు. .విజయవాడలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాలు మరియు విజయవాడ ఉత్సవ్, తదితర కార్యక్రమాలకు విచ్చేసిన గవర్నర్ ఇంద్రసేన రెడ్డి తాడిగడప లోని ఎమ్మెల్యే సుజనా చౌదరి క్యాంపు కార్యాలయంకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్ గవర్నర్ ఇంద్రసేన రెడ్డి కు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్ లు, గవర్నర్ తో కొద్దిసేపు ముచ్చటించారు.. వివిధ అంశాలపై చర్చించారు.

# శ్రీ మహాలక్ష్మి అలంకారంలో శ్రీ కనకదుర్గమ్మ దర్శనం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గాదేవి... శరన్నవరాత్రి ఉత్సవాల్లో అయిదో రోజున శుక్రవారం శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.మహాలక్ష్మీ అమ్మవారికి వేకువ జాము నుంచే దేవాలయ అర్చకులు ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా జరిపించారు.మూడు శక్తుల్లో ఒక శక్తి అయిన శ్రీ మహాలక్ష్మీ అమ్మ వారు అమితమైన పరాక్రమంతో ....డోలాసురుడనే రాక్షసుడిని సంహరించి సమస్త లోకాలకు శాంతి చేకూర్చింది. అన్ని సౌఖ్యాలతో జీవించడానికి అవసరమయ్యే ప్రతి అంశమూ ఆ దేవిస్వరూపమే. దీనికి మహిళలు ప్రతీకలుగా నిలుస్తారు. బిడ్డలకు జ్ఞానాన్ని బోధిస్తూ విద్యాలక్ష్మిగా, ఇంటిల్లిపాదికీ భోజనం పెడుతూ ధాన్యలక్ష్మిగా, కష్టాల్లో భర్తకి ధైర్యం చెబుతూ ధైర్యలక్ష్మిగా,కుటుంబం పేరు నిలిపేలా సంతానాన్ని తీర్చిదిద్దుతూ సంతానలక్ష్మిగా, భర్త సాధించే విజయానికి మూలకారణంగా ఉంటూ విజయలక్ష్మిగాఅన్ని రూపాల్లో తానే అయి సంసారాన్ని తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యతను మహిళలకు లక్ష్మీదేవి అలంకారాలు గుర్తు చేస్తాయి. తన ఓర్పు, నేర్పుతో ఈ విజయాలన్నీ సాధించే సామర్థ్యం మహిళలు అందుకోవాలనేది వీటి అంతరార్థం.పురుషుడు ఎంత ధనవంతుడైనా, భార్య చేదోడు వాదోడుగా నిలవకపోతే ఆ సంపద వ్యర్థమే అవుతుంది.ఎటువంటి సంతృప్తినీ అది అందించదు. పురుషుడికి నిజమైన సంపదఇల్లాలు. ఆమె అందించే సహకారం మాత్రమే.లోకస్థితికారిణిగా, ధన, ధ్యాన, ధైర్య, విజయ, విద్య, సౌభాగ్య, సంతాన, గజ లక్ష్మీలుగా వరాలు ప్రసాదించే అష్టలక్ష్మీ సమష్టిరూపమైన అమృత స్వరూపిణిగా...శ్రీ దుర్గమ్మ మహాలక్ష్మీ దేవిగా భక్తులను అనుగ్రహిస్తారు. శ్రీ మహా లక్ష్మీ స్వరూపంలో అమ్మవారిని దర్శించటం వల్ల భక్తులందరికీ ఐశ్వర్యప్రాప్తి, విజయం లభిస్తుందని భక్తుల నమ్మకం...

# విజయవాడలో గిన్నిస్ రికార్డు సాధన లక్ష్యంతో దసరా కార్నివాల్..

- సెప్టెంబర్ 28న 3 వేలమంది దసరా వేషధారణ కళాకారులతో అద్భుత ప్రదర్శన..
- ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరు.







**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా ఉత్సవాలకు ప్రతీకగా నిలుస్తున్న విజయవాడలో ఈసారి కొత్త చరిత్ర రాయడానికి అద్భుతమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా దసరా వైభవాన్ని పరిచయం చేస్తూ గిన్నిస్ బుక్ రికార్డుల సాధన లక్ష్యంగా ఈనెల 28న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సారధ్యంలో విజయవాడ ఉత్సవ్ లో భాగంగా భారీ దసరా కార్నివాల్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తికావస్తున్నాయి. ఈ కార్నివాల్ ఏర్పాట్లను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ శుక్రవారం సమీక్షించారు.

**విజయవాడ బందరు రోడ్డంతా పండుగ వాతావరణం..**ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు బందరు రోడ్డంతా కార్నివాల్‌కు వేదిక కానుంది. సుమారు 3 వేల మంది దసరా వేషధారణ కళాకారులు తమ అద్భుత ప్రదర్శనలతో, రంగురంగుల వేషాలతో ప్రజలను ఆకట్టుకోనున్నారు. దసరా సందర్భంలో దుర్గమ్మ వైభవాన్ని ప్రతిబింబించేలా సాంప్రదాయ, జానపద, సాంస్కృతిక కళారూపాలు ప్రదర్శించనున్నారు. ఈ ప్రదర్శనలో ప్రత్యేకంగా తయారు చేయించిన రథంపై అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది.

**అధికారులతో సమగ్ర పర్యవేక్షణ..**ఎంపీ కేశినేని శివనాథ్‌తో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా, పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, విజయవాడ స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ లతో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముఖ్యంగా బందరు రోడ్డులోని డి అడ్రస్ మాల్ ఎదుట ఏర్పాటు చేస్తున్న సభా వేదిక స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.

**ముఖ్య అతిథుల రాక – భద్రతా చర్యలు ప్రధాన అంశం..**కార్నివాల్‌కు ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరవుతుండటంతో భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే అవకాశం ఉండటంతో రహదారి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్లు, ప్రత్యేక సదుపాయాలు సిద్ధం చేయాలని ఎంపీ సూచించారు. ముఖ్యంగా ముఖ్య అతిథుల పర్యటనలో ఎటువంటి అంతరాయం కలగకుండా పోలీస్ విభాగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.

**ప్రజల కోసం సమగ్ర సౌకర్యాలు..**కార్నివాల్‌లో పాల్గొనబోయే కళాకారులు, ప్రేక్షకుల కోసం నీటి సదుపాయం, వైద్య శిబిరాలు, పార్కింగ్, శానిటేషన్ వంటి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండాలని ఎంపీ సూచించారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని అదనపు సిబ్బందిని మోహరించాలని కోరారు.విజయవాడ దసరా – జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిధ్వని.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.."విజయవాడ దసరా ఉత్సవాలు కేవలం నగర స్థాయిలోనే కాకుండా దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించేలా ఈ కార్నివాల్ వేదిక కానుంది. 3 వేలమంది కళాకారులతో జరిగే ఈ అద్భుత ప్రదర్శన ద్వారా గిన్నిస్ బుక్ రికార్డులో కొత్త చరిత్ర సృష్టించనున్నాం. విజయవాడ దసరా ఉత్సవాలు భవిష్యత్తులో మరింత విశిష్టంగా నిలుస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, పాలచూరి నాగేశ్వరరావులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

**కార్నివాల్ సమయం ప్రత్యేక ఆకర్షణలు..**కార్నివాల్ సెప్టెంబర్ 28న సాయంత్రం 5 గంటల నుంచి 7.30 వరకు జరగనుంది.దేశం నలుమూలల నుంచి వచ్చిన కళాకారులు ప్రత్యేకంగా పాల్గొననున్నారు.ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరు.28న జరిగే ఈ దసరా కార్నివాల్ విజయవాడ ప్రజలకే కాదు, మొత్తం ఆంధ్రప్రదేశ్‌కే గర్వకారణం కానుందని అధికారులు తెలిపారు.

# విజయవాడ నగరాన్ని గుంతల రహిత రోడ్లుగా ఉంచాలి

- విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరాన్ని గుంతల రహిత రోడ్లుగా ఉంచాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా గురునానక్ కాలనీ, ఎన్ ఏ సి కళ్యాణమండపం, రమేష్ హాస్పిటల్ సిగ్నల్స్, బెంజ్ సర్కిల్, వెటర్నరీ హాస్పిటల్, ఎంజీ రోడ్డు, కృష్ణలంక, వినాయకుని గుడి, కృష్ణవేణి ఘాట్, కేశఖండనశాల, హోల్డింగ్ ఏరియా, కెనాల్ రోడ్, క్యూ లైన్ ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రమేష్ హాస్పిటల్ సిగ్నల్ నుండి గురునాన కాలనీ వెళ్లే రోడ్డుని పరిశీలించి అందులో గుంతలను పెద్దగా ఉన్నాయని గమనించి అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, నగరంలో రోడ్డులన్నీ గుంతల రహిత రోడ్డులుగా ఉంచాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రధాన రహదారి అంతర్గత రోడ్లో ఎక్కడా గుంతలు ఉండకూడదని అందుకు అనుకున్నాక సిబ్బందిని ప్రతిరోజు పర్యటించి పరిశీలించి ఎక్కడ గుంతలు ఉన్న వాటిని వెంటనే పూడ్చాలని, రోడ్డుపైన వర్షపు నీటి నిల్వలు ఎక్కడ ఉండరాదని, నగరంలోని మ్యాన్ హోల్ అన్ని రోడ్లెవల్లోకి ఉండాలని అధికారులను ఆదే శించారు.మరోవైపు దశరన్న వరాత్రుల ఉత్సవ వేడుకలలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ వారు కల్పిస్తున్న సౌకర్యాలలో ఎటువంటి సౌకర్యం ప్రజలకు కలగకుండా ఉండేందుకు ప్రజలతోనే స్వయంగా మాట్లాడి వారికి ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థ ఆరాధిస్తున్న సేవలు ఎలా ఉన్నాయి తాగునీరు అందుతుందా లేదా ఉచితంగా చెప్పులు మరియు సామాన్లు భద్రపరచు ప్రదేశం, మరుగుదొడ్డి పై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అందుకు ప్రజలు వారికి ఎటువంటి ఇబ్బంది లేదని నగరపాలక సంస్థ వారు కల్పిస్తున్న త్రాగునీరు మరుగుదొడ్లు ఉచిత చెప్పుల స్టాండ్ సౌకర్యాలు ఎటువంటి ఇబ్బందులు లేవని, చాలా బాగున్నాయి అని తెలిపారు.తదుపరి కృష్ణలంక సాయిబాబా గుడి వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాడుకనీరు సరిగ్గా వస్తుందా లేదా అని స్వయంగా చూశారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, ఆరోగ్యకరమైన వాతావరణం అన్న క్యాంటీన్లో నెలకొల్పాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర కాలంనుండి భక్తుల సేవలో పునీతుడవుతున్న మజ్జి ఈశ్వరరావు

*అజాత శత్రువు గా అందరి మన్ననలు అందుకొంటున్న వివాదరహితుడు మజ్జి*





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుడి కావచ్చు, బడి కావచ్చు, స్వచ్ఛంద సంస్థ కావచ్చు ఏదైనా సరే ఈ ఆధునిక కాలంలో అందరినీ మెప్పించడం ఎవ్వరితరంకాదు. అంతర్గత కలహాలు విభేదాలు ఎన్నున్నా గానీ అసమ్మదీయులు తస్మమ్మదీయులు అందరి మనస్సును దోచుకొన్న ఒకే ఒక్కడు మజ్జి ఈశ్వర రావని చిట్టినగర్ నగరాల శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం పాలకవర్గం కమిటీ సభ్యులు అభినందిస్తున్నారు. తానొప్పక ఇతరులను నొప్పించక అప్పగించిన భాద్యతలు నూటికి నూరు శాతం నిర్వహిస్తున్న మజ్జి నిత్యం వేలాది మందికి అమ్మవారి ప్రసాదం పంపిణీ భాద్యతలు గత పన్నెండేళ్ల నుండి నిర్వహిస్తున్నారు. విసుగు విరామం లేకుండా అమ్మవారి, భక్తుల,సేవలో తరిస్తున్న ఆయన గతంలో పాలకవర్గం లో కార్యదర్శి హోదాలో కూడా మచ్చ లేని మనిషిగా అందరి అభిమాన పాత్రులయ్యారని సహచర కమిటీ సభ్యులు ఆయన సేవలు కొనియాడుతున్నారు. గతేడాది ఈయన సేవలు గుర్తించి విజయవాడ ఎమ్ పీ కేశినేని శివనాథ్ (చిన్ని ) చేతులు మీదుగా సన్మానించారు.

## అమ్మ ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోంది

భక్తులకు ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు చాలా బాగున్నాయి

రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి అలంకృత దుర్గమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం ఇంద్రకీలాద్రి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని.. ప్రజలు క్షేమంగా ఉండాలని.. గౌరవ ముఖ్యమంత్రికి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు మరింత శక్తి ఇవ్వాలని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో భక్తులకు చేసిన ఏర్పాట్లు చాలా బాగున్నాయని.. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని మంత్రి సంధ్యారాణి తెలిపారు.

## శ్రీ కనకదుర్గమ్మ ని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ దేవాలయాన్ని శుక్రవారం సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాదేవి మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు గవర్నర్ కి ఘన స్వాగతం పలికారు. ఆలయానికి విచ్చేసిన గవర్నర్ గారికి ఆలయ ప్రధాన ద్వారం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ హరి జవహర్‌లాల్, దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ రామచంద్ర మోహన్, దేవాలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) వి.కె.శీనా నాయక్ లు పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో గవర్నర్‌ను ఆలయంలోకి ఆహ్వానించారు.

అనంతరం, శ్రీ గవర్నర్ శ్రీ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. వేద పండితులు గవర్నర్ గారికి వేదాశీర్వచనం చేశారు. అమ్మవారి దర్శనానంతరం ఆలయ అధికారులు గవర్నర్ గారికి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.గవర్నర్ కి పర్యటన అనంతరం, ముఖ్య కార్యదర్శి హరి జవహర్‌లాల్ ఆలయ అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాల గురించి వాకాబు చేశారు. దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ రామచంద్ర మోహన్ కూడా ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై వివరణ ఇచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈఓ వి.కె. శీనా నాయక్ భక్తులకు అందిస్తున్న సేవలు, సౌకర్యాల గురించి గవర్నర్‌కి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులతో పాటుగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ, పోలీసు కమిషనర్ రాజశేఖర బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాత్యాయనీ దేవి అలంకారంతో దర్శనమిచ్చిన చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మిఅమ్మవారు



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 26: (వార్తా ప్రభ ప్రతినిధి)** దసరా ఉత్సవాల సందర్భంగా చిట్టి నగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు శుక్రవారం శ్రీ కాత్యాయనీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ప్రారంభమైన అయిదవ రోజున ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీ కాత్యాయనీ దేవి అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ డి ఎల్ వి. రమేష్ బాబు, ఎన్టీఆర్ జిల్లా ఇన్స్పెక్టర్ సుజన్ అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు. అలాగే నగరాల సామాజిక వర్గ పెద్దలు బాయన వెంకట్రావు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళాశ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ దసరా సందర్భంగా ప్రతినిత్యం ఉదయం సాయంత్రం వేళల్లో పెద్ద సంఖ్యలో భక్తులు ముఖ్యంగా మహిళా భక్తులు తరలివచ్చి వివిధ అలంకారాల్లో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతోందని వివరించారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకొని దేవస్థానంలో భక్తులకు తగిన ఏర్పాట్లు చేశామని వివరించారు. దసరా మహోత్సవాలను ఎంతో భక్తి ప్రపత్తులతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామని వారు చెప్పారు. ప్రతినిత్యం వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుంటున్నారని చెప్పారు. ప్రతినిత్యం సాయంత్రం వేళల్లో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తజనులను అలరిస్తున్నాయని వివరించారు. కాగా ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, కమిటీ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, కామందుల నరసింహారావు, మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు, పోతిన వెంకట ధర్మారావు, పిళ్ళా విజయ్ కుమార్ , తమ్మిన సూర్యకుమారి , తొత్తడి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ,కామినేని పై పేర్ని నాని ఫైర్ .

**డీఎస్సీ విద్యార్థులను ప్రాథమిక స్థాయిలోనే మోసగించిన కూటమి ప్రభుత్వం.**
**రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలం.**




**మచిలీపట్నం సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అసెంబ్లీ వేదికగా జగన్ మోహన్ రెడ్డి పై బాలకృష్ణ, కామినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన పేర్ని వెంకట్రామయ్య నాని. కృష్ణాజిల్లా మచిలీపట్నం వైఎస్ఆర్సిపి కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్ని నాని బాలకృష్ణ, కామినేని శ్రీనివాసరావు పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కైకలూరు ప్రజల కష్టాలు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావుకు పట్టవని అన్నారు.
కైకలూరులో దళితుల పై జనసేన నేతలు కత్తులతో దాడి చేస్తే మాట్లాడలేదు ,ప్రజల కష్టాల గురించి మాట్లాడటం చేతకానోడు అసెంబ్లీలో జగన్ మోహన్ రెడ్డి గురించి మాట్లాడుతున్నాడు అని ఎద్దేవా చేశారు. 80 ఏళ్లు మీదపడినా కామినేని శ్రీనివాస్ కు ఇంగితజ్ఞానం లేదు అన్నారు ఊరుపొమ్మంటున్నా కాడి రమ్మంటున్నా ఈ వయసులో అసత్యాలు మాట్లాడటం భావ్యమేనా అని ప్రశ్నించారు.అర్జంట్ గా మంత్రి అయిపోవాలని కామినేని ఆరాటం అని అన్నారు.పవన్ ఉపముఖ్యమంత్రిగా హెలీకాప్టర్లలో తిరుగుతుండటం బాలకృష్ణ చూడలేకపోతున్నాడు అని తన బావతో సమానంగా పవన్ జామర్ కార్లలో తిరుగుతుంటే తట్టుకోలేకపోతున్నాడు. పవన్ కు చంద్రబాబు ఒంగి ఒంగి సలామ్ కొడుతుంటే కుతకుతలాడిపోతున్నాడు అని అన్నారు. బాలకృష్ణ వల్ల అసెంబ్లీ గేటు దగ్గర కూడా బ్రీత్ ఎనలైజర్లు పెట్టాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. పవన్ కళ్యాణ్ ను చూసి తట్టుతోలేని సైకో బాలకృష్ణ అని పురాణాలు,వేదాలు బట్టీ బడితే సరిపోదు, అన్నీ బట్టీపడితే ఇలానే ఉంటుంది మ్యాన్షన్ హౌస్ వేస్తే ఇలానే ఉంటుంది అని తీవ్రంగా విమర్శించారు. బాలకృష్ణ స్వయంగా నాతో ఫోన్ లో మాట్లాడాడు. నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల పై ప్రమాణం చేసి చెబుతున్నా, దమ్ముంటే నువ్వు నీ తల్లిదండ్రుల పై ప్రమాణం చెయ్యి బాలకృష్ణ అని అన్నారు. నందమూరి తారకరామారావు, బసవతారకం ఎంత గొప్ప వ్యక్తులు అలాంటి వారి కడుపున పుట్టిన నువ్వు ఇంతలా దిగజారిపోవడం సిగ్గుచేటు అఖండ సినిమా కోసం బాలకృష్ణ నాకు స్వయంగా ఫోన్ చేశాడు. జగన్ మోహన్ రెడ్డితో అపాయింట్ మెంట్ ఇప్పించండి అని అడిగారు.యావజ్జీవ శిక్ష నుంచి తప్పించుకున్న విషయం గుర్తు లేదా అని అన్నారు.మనిషి జన్మ ఎత్తినవాడెవడైనా చేసిన సాయం మర్చిపోతాడా అని సినీ పరిశ్రమకు జగన్ స్థలాలు ఇస్తామన్నారు . జగన్ మోహన్ రెడ్డి ఆలోచనను గౌరవించి చిరంజీవి,రామ్ చరణ్ వైజాగ్ లో స్థలం కొన్నారు అని తెలిపారు. చంద్రబాబు ఏనాడైనా సినీపరిశ్రమకు మేలు చేశాడా అని చంద్రబాబు సినీపరిశ్రమను తన ఈవెంట్లకు...అడ్వర్టైజ్ మెంట్లకు వాడుకున్నాడు తప్ప పరిశ్రమకు చేసిందేమీ లేదన్నారు. విదేశాల్లో ఉన్నప్పటికీ చిరంజీవి పెద్ద మనసుతో స్పందించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. అలానే గత రోజు మండలంలో డీఎస్సీ విద్యార్థులకు నియామక పత్రాలు అందజేయడానికి తీవ్రంగా విమర్శించారు పేర్ని వెంకటరామయ్య నాని. నెలకు ప్రోగ్రాం పెట్టి ఫోటోషూట్ చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి విద్యా శాఖ మంత్రి ముగ్గురు హెలికాప్టర్ల తిరగటమే సరిపోయిందని, కర్నూల్ ఉల్లి రైతులను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతుల పండించే ధాన్యం తినడానికి పనికిరాని వైన్ తయారీకి పనికొస్తాయని అన్న ముఖ్యమంత్రి వ్యవసాయ పంటలకు వేటికి గిట్టుబాటు ధర ఇచ్చిన పాపాన పోలేదన్నారు. రైతులను నిలువునా మోసగించిన దగాకోరు ప్రభుత్వం అన్నారు. రైతులను పట్టించుకోకుండా జగన్మోహన్ రెడ్డి , భారతి పై పడి ఆడటం మానుకోవాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో నగర వైయస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు మేకల సుబ్బన్న,

## కళలకు పూర్వ వైభవం...



**గుడ్లవల్లేరు: సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేవస్థానాల్లో దసరా నవరాత్రుల్లో ప్రదర్శించే కళలకు పూర్వ వైభవం వస్తోంది. మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో దసరా నవ రాత్ర మహోత్సవాల్ని పురస్కరించుకుని ప్రదర్శించిన నాటక, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులకు మానసికోల్లాసం కలిగించాయి. గుడివాడ పాదర్తి సిస్టర్స్ వారిచే కూచిపూడి నత్యప్రదర్శన, చిన్నాపురం శ్రీ బాలసరస్వతి నాట్యమండలి వారిచే బాలనాగమ్మ అను పౌరాణిక నాటకం వంటి కార్యక్రమాలు భక్తుల్ని అలరించాయి. భోగిరెడ్డిపల్లి శ్రీ నాగసాయి మహిళా భక్త సమాజం వారిచే భజన, గుడివాడ శ్రీ విజయ దుర్గా భజన సమాజం వారిచే భజన, తరకటూరు శ్రీ విఘ్నేశ్వర భజన సమాజం వారిచే భజన కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం కళాకారుల్ని దేవస్థాన ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, మాజీ సర్పంచి కొడాలి రామరాజు, దేవస్థాన సభ్యులు సన్మానించారు.

## కొండలమ్మను దర్శించుకున్న పొట్లూరి....



**గుడ్లవల్లేరు: సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని గుడ్లవల్లేరు ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవికుమార్ దంపతులు దసరా నవరాత్రుల్ని పురస్కరించుకుని శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సన్మానించి అమ్మవారి చిత్ర పటంతో పాటు లడ్డూ ప్రసాదాలను అందించారు. తొలుత ఆయన పేరిట అమ్మవారికి వేద పండితులు ప్రత్యేక పూజలను ఒనరించారు. కార్యక్రమంలో దేవస్థాన ఈఓ ఆకుల కొండలరావు, దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు, మాజీ సర్పంచి కొడాలి రామరాజు, పోలవరపు వెంకట్రావు, చాపరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జీఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పట్టణ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధానంగా జీఎస్టీ సంస్కరణలు, ప్రధాన మంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఏవం ఉత్తన్ మహాభియాన్, పీఎం సూర్యఘర్ ప్రగతి, అన్న క్యాంటీన్ల నిర్వహణ, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలపై సానుకూల ప్రజా దృక్పథం, పారిశుద్ధ్యం నిర్వహణ తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలెక్టర్లతో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలు ప్రతిఒక్కరికీ అందేలా రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించిన నేపథ్యంలో, వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రచార కార్యక్రమాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఏ వస్తువుకు ఎంత పన్ను తగ్గిందన్న అంశాలను పట్టణ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ ప్రజలకు తెలిసేలా ప్రకటనలు జారీ చేయాలని ఆదేశించారు. జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు, వ్యాపారులకు కలిగే ప్రయోజనాలను



వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. వివిధ ప్రసార మాధ్యమాలతో పాటు కళాకారులను వినియోగించి జీఎస్టీ సంస్కరణ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ సందర్భంగా మచిలీపట్నంలో షాపింగ్ ఫెస్టివల్ నిర్వహణకు రూపకల్పన చేయాలని, అందుకు కలంకారి, జ్యూవెలరీ, క్లాత్, మెడికల్, ఎలక్ట్రానిక్స్ తదితర ట్రేడ్ అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఏఎస్పీ వీవీ నాయుడు, కమర్షియల్ టాక్స్ అడిషనల్ కమిషనర్ బాలాజీ బాబు, జాయింట్ కమిషనర్ కల్పన, మచిలీపట్నం, పెడన, గుడివాడ, ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ మనోహర్ రావు, బి రమ్య తదితరులు కలెక్టర్ తో పాటు పాల్గొన్నారు.

## మెంటల్ సర్టిఫికెట్ తెచ్చుకున్న బాలకృష్ణా నీకన్నా పెద్దసైకో ఎవరు ?

● వైయస్ జగన్ గారి జోలికొస్తే ఖబడ్దార్,ఊరుకునేది లేదు ! ● బాలకృష్ణ కు గౌస్ మొహిద్దీన్ హెచ్చరిక !! ● వక్ఫ్ బోర్డు మాజీ ఛైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దీన్



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అసెంబ్లీ సాక్షిగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ని కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు బాలకృష్ణ కంటే పెద్ద సైకో ఎవరూ ఉండరని.. మరోసారి వై ఎస్ జగన్ ని కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వై యస్ జగన్ అభిమానుల ఆగ్రహావేశాలు చవిచూడాల్సి ఉంటుందని వైసిపి సీనియర్ నాయకులు, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ ఛైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దీన్ బాలకృష్ణ ను,టిడిపి నాయకులను ఘాటుగా హెచ్చరించారు.అనాడు సైకో బాలకృష్ణ చేసిన నేరాన్ని రాజకీయం చెయ్యకుండా దివంగత వైయస్ రాజశేఖరరెడ్డి పెద్ద మనసుతో దయతలిస్తే, హత్యాయత్నం(307) కేసునుండి బయటపడి ఈరోజు ఈ స్థాయిలో ఉన్న బాలకృష్ణ జీవితాంతం వైయస్ రాజశేఖర రెడ్డి కుటుంబానికి రుణపడాలని,అటువంటిది మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని కించపరుస్తూ అసెంబ్లీ సాక్షిగా బాలకృష్ణ వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం అని గౌస్ మొహిద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏనాడు సిని పరిశ్రమను,సినీ ప్రముఖులను ఇబ్బంది పెట్టకుండా వారి విన్నపాలను గౌరవిస్తూ సినీ పరిశ్రమ బాగు కోసం వైఎస్ జగన్ సముచిత నిర్ణయాలు తీసుకుంటే ..నీ విజ్ఞప్తితో రాజకీయాలు చూడకుండా అఖండ సినిమా టిక్కెట్ల ధరలు పెంచడానికి అనుమతించిన సంగతి మరిచావా బాలకృష్ణా అని గౌస్ మొహిద్దీన్ ప్రశ్నించారు ? ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తాడో తెలియని పెద్ద సైకో బాలకృష్ణ వ్యవహార శైలి గురించి అందరికీ తెలుసని,నీకు అంత నోటిదూల ఉంటే నీ తండ్రి ఎన్టీఆర్ కి వెన్నుపోటు పొడిచి,మీ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసిన మీ బావ చంద్రబాబు మీద చూపించుకోవాలని అంతే కానీ నువ్వు జీవితాంతం ఋణ పడాల్సిన వైయస్ కుటుంబం జోలికొస్తే ఊరుకునేదిలేదని గౌస్ మొహిద్దీన్ ఈ సందర్భంగా బాలకృష్ణ ను తీవ్రంగా హెచ్చరించారు.

## సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్ పై విస్తృత అవగాహన సదస్సులు

**సి ఎస్ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్**

**ఏలూరు, సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏలూరు జిల్లాలో



నెల రోజులపాటు సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ పేరుతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కు తెలిపారు. జీఎస్టీ 2.%వా% విస్తృత అవగాహన,. అన్నా కేంటీన్ల నిర్వహణ, పురపాలక సంఘాలలో పారిశుధ్యంలపై ప్రజల సంతృప్తి స్థాయి, పి.ఎం.కుసుమ్ తదితర అంశాలపై రాష్ట్ర సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏలూరు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను సీఎస్ కి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికి ఎంతమేరకు ఆదా అవుతుందో తెలియజేసేందుకు సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ పేరుతో నెల రోజులపాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల సంతృప్తి స్థాయి మేరకు అన్నా కేంటీన్ల నిర్వహణలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత పాటిస్తున్నామని, మునిసిపాలిటీలలో పారిశుధ్య కార్యక్రమాలు అమలుచేస్తున్నామని కలెక్టర్ తెలియజేసారు. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వివరాలు ప్రతీ ఒక్కరికీ తెలియజేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అన్నా కేంటీన్లలో నాణ్యమైన ఆహారం అందించాలని, పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో మునిసిపాలిటీలు, గ్రామాలలో ఎటువంటి అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా పారిశుధ్య చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమర్షియల్ టాక్స్ జాయింట్ కమీషనర్ బి. నాగార్జునరావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కు నైపుణ్యాలు పెంచుకోవాలి-జాఫర్ సాదిక్



**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 26 (వార్తా ప్రభ ప్రతినిధి):**యువత అకాడమిక్ విద్యతో పాటు,సాఫ్ట్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని డాక్టర్ జాకీర్ హుస్సేన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జాఫర్ సాదిక్ తెలిపారు.పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంచుకుంటే ఉద్యోగాల కొరత లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళా ను ఆయన ప్రారంభించారు. ఏ .పి .ఎస్ .డి .సి స్కిల్ హబ్ ద్వారా నైపుణ్యాల అభివృద్ధికి అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎన్టీఆర్ జిల్లా ప్లేస్మెంట్ అధికారి ఆకురాతి మోహన్ బాబు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 139 మంది అభ్యర్థులు హాజరుకా గా 63 మందిని ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయబడ్డారన్నారు. ఎంపికైన అభ్యర్థులకు సంబంధిత కంపెనీలు నియామక పత్రాలు అందజేశారు.ఈ జాబ్ మేళాలో ఇన్నో సోర్స్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ (హెచ్ .ఆర్ .ఎం) శ్రీనివాసరావు ,వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ (హెచ్ .ఆర్ .ఎం) పవన్ కుమార్ ,సుజనాల ఎనర్జీ లిమిటెడ్ (హెచ్ .ఆర్ .ఎం) లక్ష్మీ వరప్రసాద్ ,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మస్తాన్ వలి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నాగుల్ మీరా, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడాలి

***జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి రాంబాబు మాజీ ముఖ్యమంత్రి జగన్ సూచన***

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 26(వార్తా ప్రభ ప్రతినిధి):**వైఎస్సార్ సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, ఆమె భర్త రాంబాబు వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గ సమస్యలు,ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాలు గురించి జగన్ కు వివరించారు. అనంతరం జగన్ వారికి ప్రజా సమస్యల పై చేస్తున్న పోరాటాలు తన దృష్టికి వచ్చాయని, ఇదేవిధంగా పోరాటం చేస్తూ ప్రజలకు అండగా



ఉండాలని సూచించారు. అంతేకాకుండా వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు ధైర్యం గా ఉండాలని, వారికి ఏ కష్టం వచ్చినా నాయకులే దగ్గరుండి చూసుకోవాలని తెలిపారు. తప్పకుండా భవిష్యత్తు తమదేనని అప్పటివరకు అధైర్య పడకుండా పోరాటం కొనసాగించాలన్నారు.

## ఆరోగ్యకరమైన కుటుంబ వ్యవస్థ కొరకు వైద్య శిబిరాలు.



**మచిలీపట్నం సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మన భారత ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్య మంత్రివర్యుల నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కొరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మచిలీపట్నం రూరల్ మండలం కానూరు గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రతి మహిళ ఆరోగ్యకరంగా ఉండాలని తద్వారా ఆరోగ్యకరమైన కుటుంబాల వ్యవస్థ ఏర్పాటు అవుతుందని అన్నారు. ప్రధానమంత్రి ఈ వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ వైద్య శిబిరాల ద్వారా మహిళలు వచ్చే మధుమేహం రక్తపోటు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భసాయ క్యాన్సర్ వంటి పలు రకాల వ్యాధులను ముందుగానే నిర్ధారించవచ్చని తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని ప్రతి మహిళ ఈ వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీహరి,వీరో దాస్, దివి మహేష్, బొమ్మిడి ఏడుకొండలు,పీత రాము,బొలిశెట్టి నాని,ఈవన సత్యనారాయణ, వీర చిన్న,సేరు నరసింహ రావు ప్రైమరీ హెల్త్ కేర్ డాక్టర్స్,ఏఎన్ఎంలుబుక్ కీపర్లు, అంగన్వాడి కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## మహిళల కోసం మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు.



**మచిలీపట్నం సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం కార్పొరేషన్ 45వ డివిజన్లో ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో గల ట్రెజరీ ఆఫీస్, ఎమ్మార్వో ఆఫీస్, తాలూకా పోలీస్ స్టేషన్, అంగన్వాడి ఆఫీస్, సబ్ జైలు, జ్యూడిషియల్ మ్యాజిస్ట్రేట్ కోర్ట్ పలు రకాల ఆఫీసుల పనిమీద వచ్చే ప్రజలు, ఆఫీసులో సిబ్బంది మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నందున సదరు విషయాన్ని మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ తీసుకు వెళ్లిన వెంటనే మున్సిపల్ కమిషనర్ తో మంత్రి కొల్లు రవీంద్ర వెంటనే మాట్లాడి ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో శుక్రవారం మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేశారు. మొబైల్ టాయిలెట్ ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో ఏర్పాటు చేయించడం పట్ల ఆఫీసులకు పనుల మీద వచ్చే ప్రజలు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేసి, మంత్రి కొల్లు రవీంద్ర కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు

## జగన్ పై బాలయ్య వ్యాఖ్యలు అహంకారపూరితం

**కొండపల్లి మున్సిపాలిటీ వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు**



**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 26(వార్తా ప్రభ ప్రతినిధి):** నటుడు,హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణవి అహంకారపూరిత వ్యాఖ్యలు అని కొండపల్లి మున్సిపాలిటీ వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు మండిపడ్డారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని సైకో అని సంబోధించడాన్ని తీవ్రంగా ఖండించారు. దివంగత నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బాలకృష్ణ ఇంటిలో జరిగిన సంఘటనలో అతనికి చేసిన సాయం మరచిపోయి జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఎన్టీఆర్ కుమారుడు కాకపోయి ఉంటే బాలకృష్ణకు గుర్తింపు ఉండేది కాదన్నారు. స్త్రీ జాతిని కించపరిచే విధంగా, అవమానకరంగా మాట్లాడిన బాలకృష్ణ హిందూపురానికి ఎమ్మెల్యే కావడం దురదృష్టకరమన్నారు. అఖండ సినిమా టికెట్ల పెంపు విషయంలో జగన్ ద్వారా పొందిన మేలు మర్చిపోయావా? అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే బాలకృష్ణ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఎనిమిదవ 8వ రోజుకు బూడిద ఉద్యమం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 26(వార్తా ప్రభ ప్రతినిధి):** ఉచిత బూడిద లోడింగ్ చేయాలని,బూడిద అమ్మకం కాంట్రాక్టు రద్దు చేయాలని డాక్టర్ ఎన్టీటీపీఎస్ టిప్పర్, లారీ ఓనర్స్ సొసైటీ తలపెట్టిన రిలే నిరసన దీక్షలు గురువారానికి 8వ రోజుకు చేరుకున్నాయి. జెన్కో సంస్థ తన స్వలాభం కోసం స్థానిక ట్రాన్స్పోర్టర్స్ పొట్ట కొట్టే నిర్ణయం తీసుకోవడం వల్ల నెల రోజులుగా లారీ లకు కిరాయిలు లేక నానా ఇబ్బందులు పడుతున్నామని సొసైటీ అధ్యక్షుడు కోయ వెంకట్రావ్ తెలిపారు. దీక్షదారులకు నిమ్మ రసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. మైలా సైదులు, సభ్యులు పాల్గొన్నారు.

# వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

● చాకలి ఐలమ్మ విగ్రహానికి ఘన నివాళులర్పించిన మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ● ఐలమ్మ జయంతి వేళ... రోడ్లు, నీరు లేక నరకం.. ● ఈటల రాజేందర్ ముందు, పేదల ఆవేదన!





**జవహర్ నగర్, సెప్టెంబర్ 26:(వార్తా ప్రభ)**మల్కాజిగిరి లోక్‌సభ సభ్యులు ఈటెల రాజేందర్ శుక్రవారం జవహర్ నగర్, 28వ డివిజన్‌లోని శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ఆనాటి దుర్మార్గాలను, పెత్తందారులను, దోపిడీని, అణిచివేతను ఎదిరించిన వీరవనిత అని కొనియాడారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి, స్వాతంత్ర్యం వస్తే పేదల బతుకులు బాగుపడతాయని ఆశించిన మహనీయురాలిగా ఆమెను అభివర్ణించారు.

**ఐలమ్మ జాతి ప్రజల ఆవేదన** ఈ వేడుకల్లో పాల్గొన్న రజక జాతి ప్రజలు తమ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. జనగాం, నల్లగొండ, సూర్యాపేట వంటి ప్రాంతాల నుంచి పొట్ట చేత పట్టుకొని జవహర్ నగర్‌కు వచ్చి పది, పదిహేనేళ్లుగా నివసిస్తున్నప్పటికీ, తమకు కనీస సౌకర్యాలైన రోడ్లు, మంచినీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. "మా చాకలి ఐలమ్మ ఏ జాతుల కోసం అయితే పోరాడారో, ఆ జాతులకే సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్న తీరు బాధాకరం" అని వారు మొరపెట్టుకున్నారు. అంతేకాకుండా, పదిహేనేళ్ల క్రితం 60–80 గజాల్లో ఇల్లు కట్టుకున్న వారిని "హైడ్రా" పేరుతో బెదిరిస్తున్నారని ఎంపీకి వివరించారు.పేదరికం నుండి విముక్తి, సామాజిక గౌరవం అవసరంఈటెల రాజేందర్ స్పందిస్తూ, చాకలి ఐలమ్మ జయంతి లేదా వర్ధంతి ఉత్సవాలు జరుపుకుంటున్న ఈ సందర్భంలో, ఈ వర్గాలకు నిజమైన పేదరికం నుండి విముక్తి లభించాలని, వారికి సామాజిక గౌరవం పెరగాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఐలమ్మ ఆశయాలను నిజం చేయాలంటే, ఆమె పోరాడిన పేద వర్గాలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ అధ్యక్షులు కమల చారి, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, కొర్ర పుణ్యరాజు, గుప్త సంతోష్ కుమార్‌తో పాటు పలువురు కార్యకర్తలు, నాయకులు మరియు కాలనీ వాసులు కేకే చారి శ్రీ లక్ష్మీనరసింహ కాలనీ ఫేస్ 1 ఆర్ సి శ్రీకాంత్, భాష్యాక మహేందర్ , పాల్గొన్నారు.ఈ ఉత్సవాన్ని విజయవంతం చేసిన వారిలో తెలంగాణ రజక సమితి గౌరవ అధ్యక్షులు అశోక్, అధ్యక్షులు రాములు, కార్యదర్శి సకినాల రవి, రత్నాల కనకయ్య, పెద్దాపురం కుమారస్వామి, కుమార్, యాకన్న, రాజిరెడ్డి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ జనరల్ రజక సంఘం అధ్యక్షులు గుమ్మడి రాజు, ఉపాధ్యక్షులు సింగారపు కొమురయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ లొంక రాజు, ప్రధాన కార్యదర్శి శంకరయ్య, కోశాధికారి సింగారపు బుచ్చి రాములు, ప్రచార కార్యదర్శి చిట్టి సుమన్, సహాయదారులు మధు, ప్రభాకర్, నరేష్, సతీష్, ప్రవీణ్, వెంకన్న, సైదులు, రాములు, కుమార్, అంజయ్య, సాయి, సంతోష్, అశోక్, స్వామి, శ్రీను, ఉపేంద్ర చారి, రాజు, బ్రహ్మచారి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరి బలిజ జీ.ఓ. 5 ను రద్దు సీఎం, డిప్యూటీ సీఎం ల దృష్టికి తీసుకెళ్ళండి

*బీసీ వెల్ఫేర్ మంత్రి సవితని,*
*బి.సి. శాఖ కార్యదర్శి సత్యనారాయణ తో చర్చలు జరిపిన రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్*





**అమరావతి... సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గిరి బలిజ పేరుమీద ఇచ్చిన జి ఓ నెంబర్ 5 ను రద్దు చెయ్యాలని రాష్ట్ర కాపు జేఏసీ డిమాండ్ చేసింది. శుక్రవారం రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్,కాపు ఉద్యోగులసంఘం కన్వీనర్ సోమరౌతు రామకృష్ణ లు బీసీ వెల్ఫేర్ శాఖా మంత్రి ఎస్ సవిత ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.సమాజికంగా బలిజ వర్గం తో ఎటువంటి బంధుత్వం లేని దొమ్మరులను గిరి బలిజ గా మార్చడం బలిజలను అవమనించడమే అని మంత్రి సవిత దృష్టి కి తెచ్చినట్లు చందు జనార్దన్ తెలిపారు. రాష్ట్ర కాపు జేఏసీ ఇచ్చిన వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళతానని మంత్రి సవిత తెలిపారు. బీసీ వెల్ఫేర్ కార్యదర్శి ఎస్ సత్యనారాయణ ని కలసి దొమ్మరులను గిరి బలిజ లో చేర్చు తూ ఇచ్చిన జీ ఓ 5 ను రద్దు చెయ్యాలని కోరి రాష్ట్ర కాపు జేఏసీ వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా సామజికంగా దొమ్మరులకు బలిజ లతో బంధం లేదని జీ ఓ 5 ను రద్దు చేయాలనీ కోరడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యాలయానికి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి జీ ఓ 5 రద్దు కోరుతూ వినతి పత్రాలు ఇవ్వడంమే కాక పెద్దల దృష్టి కి తీసుకెళ్లడం జరిగిందని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ తెలిపారు. ప్రభుత్వ విధానం గిరి బలిజ లో బలిజ ను తక్షణం తొలగించాలని జనార్ధన్ కోరారు.

# శిల్పారామం లో బతుకమ్మ సంబరాలు

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 26 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం లో నవరాత్రి, బతుకమ్మ,దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు.డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియువీవర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో దాదాపుగా వంద చేనేత స్టాల్స్ ఏర్పాటుచేయడం జరిగాయి. బనారస్,చెందేరి, కోట,గుజరాతీ,ఉప్పాడ ,బనారస్,కాశ్మీరీ,మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి.సాంస్కృతిక కార్యక్రమాలలో



భాగంగా ఒడిసి మరియు కూచిపూడి నృత్యాలు అలరించాయి.బెంగళూరు నుండి విచ్చేసి న ఒడిసి కళాకారులూ కుమారి నైయానా,కుమారి ప్రిశ లు తమ ప్రదర్శనలో గణేష్ శ్లోక, నవదుర్గ,వసంత్ పల్లవి,శివ స్తుతి,మోక్షఅంశాలను ప్రదర్శించారు.కుమారి ఎం ఎస్ ఎల్ ప్రవీణ శిష్య బృందం "వాసవి సాక్షాత్కారం "నృత్య రూపకాన్ని మరియు వినాయక కౌతం,తాండవ నృత్యకారి,అన్నాడా నర్తన గణపతిమ్,చేరి యశోదకు,జతిస్వరం,శారదా శ్యామలే,శ్రీలలిత హారతి,దేవి మహత్యం,శ్రీమాత కౌతం,అంశాలను దాదాపుగా 90 మంది కళాకారులూ పాల్గొన్నారు.

# సాంతూరు పొన్నవరం లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి,

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి శుక్రవారం సొంత ఊరు పొన్నవరం విచ్చేశారు . పొన్నవరం శివాలయం లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మహాలక్ష్మి అవతారాన్ని దర్శించుకున్నారు.దేవి నవరాత్రులను పురస్కరించుకొని కనకదుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషా లతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆకాంక్షించారు...అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. వారి నుంచి ఎమ్మెల్యే వినతులు స్వీకరించారు



# సి.బి.ఎన్ బ్రాండ్, లోకేష్ బాబు కృషితో ఏపీ కి దిగ్గజ ఐటీ సంస్థలు

**ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ను పునరుద్ధరించే విధంగా పారిశ్రామిక పాలసీ రూపకల్పన**
**ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు**



**గన్నవరం, సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గన్నవరం నియోజకవర్గానికి రెండు యం.ఎస్.యం.ఈ లు కేటాయించినందుకు ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అసెంబ్లీ వేదికగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ధన్యవాదాలు తెలిపారు.ఈరోజు జరిగిన ఏపి శాసనసభ సమావేశంలో యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక పాలసీను ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు బ్లూ ప్రింట్ గా అభివర్ణించారు. ప్రస్తుతం ఏపీ లో పరిశ్రమల అభివృద్ధికి అమలు చేస్తున్న స్ట్రాటజీ 4.%శీ% మరియు పారిశ్రామిక ప్రోత్సాహకాలు బ్రాండ్ ఆంధ్రాను పునరుద్ధరించే విధంగా ఉన్నాయని తెలిపారు. బ్రాండ్ సి.బి.ఎన్, లోకేష్ బాబు కృషితో దిగ్గజ ఐటీ సంస్థలైనా టి.సి.ఎస్, గూగుల్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలి వస్తున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గన్నవరం నియోజకవర్గంలో అశోక్ లేలాండ్ కంపెనీని వెనక్కి తీసుకొచ్చామని, ముఖ్యమంత్రి సహకారంతో పాత ధరలకే పరిశ్రమలకు భూములను కేటాయించామని గుర్తు చేశారు. మల్లవల్లి ఎస్.ఈ.జెడ్ ను అభివృద్ధి చేసేందుకు అన్ని రకాలుగా చర్యలు చేపట్టామని తెలిపారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో 31% ఎయిర్ ట్రాఫిక్ పెరిగిందని దానికి అనుగుణంగా విమానాశ్రయ విస్తరణ పనులను వేగంగా చేపడుతున్నామని తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో 15 వేల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. మల్లవల్లి పారిశ్రామికవాడ లో 2024 కి ముందు 2800 గా ఉన్న ఎంప్లాయిమెంట్ సంఖ్య ప్రస్తుతం 6000 కు చేరిందని తెలిపారు. మల్లవల్లి పారిశ్రామికవాడ లో పరిపాలన భవనం, 132 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ మరియు నీటి సౌకర్యం తదితర అంశాలను త్వరితగతిన ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీరపనేనిగూడెంలో ఎం.ఎస్.ఎం.ఈ ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2029 నాటికి 30 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో అమర్ రాజా బ్యాటరీస్, లూలూ గ్రూప్, పేజ్ ఇండస్ట్రీస్ లాంటి ప్రముఖ సంస్థలు రాష్ట్రం వదిలి వెళ్లిపోయాయని, గన్నవరం నియోజకవర్గ పరిధిలో అశోక్ లేలాండ్ సంస్థను సైతం వెనక్కి పంపి నిరుద్యోగ శాతాన్ని పెంచారని విమర్శించారు. ప్రస్తుతం ఏపి లో పరిశ్రమల స్థాపనకు ఇన్స్టంట్ అప్రూవల్స్, డీమ్డ్ అప్రూవల్స్ వంటి సంస్కరణలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# దొనకోటి గంగమ్మ తల్లికి త్రిశూలం వితరణ



**చంద్రగిరి : సెప్టెంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భాకరాపేట కనుమ రహదారిలో ఉన్న దొనకోటి గంగమ్మ దేవాలయానికి ఎ.రంగంపేట గ్రామానికి చెందిన దాత దేవీలాల్ కుటుంబం రూ.20 వేల విలువైన త్రిశూలాన్ని విరాళంగా అందించారు. శుక్రవారం ఉదయం గ్రామంలో త్రిశూలాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి మెరువన చేసి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకుల పర్యవేక్షణలో త్రిశూల ప్రతిష్ఠ జరగగా, గ్రామస్తులు అమ్మవారికి పొంగళ్లతో సహా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ముక్కులు చెల్లించుకున్నారు. దాత దేవీలాల్ కుటుంబానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపతి రాయల్, వాసు రాయల్, ధనమ్మ, దాత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రమణీయం- విజయ నర్తన

**పవిత్ర సంగమం వద్ద ప్రేక్షకులను ఆకర్షిస్తున్న విజయనర్తనం కొండపల్లి ఉత్సవ్**
**చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు సారధ్యంలో విజయవంతం విజయ నర్తనం**






**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 26 (వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక పవిత్ర సంగమంలో విజయ నర్తనం కొండపల్లి ఉత్సవ్ వేదికపై ప్రదర్శిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను రంజిపజేస్తున్నాయి. ఈ వేదికపై శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఐదో రోజుకు చేరాయి. శుక్రవారం రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. హైదరాబాద్ కు చెందిన మాధవి పవన్ కుమార్ బృందం కూచిపూడి నృత్యాలు, 25 మందితో ఫ్యూజన్ డ్యాన్స్ ఆకట్టుకున్నాయి. డ్రీమ్ ఆడియో సంస్థ సినీ సంగీత విభావరి సంగీత ప్రేమికులను ఓలలాడించింది. హైదరాబాద్ కు చెందిన దాసరి కృష్ణప్రియ నవీన్ బృందం కోలాటం, 20 మంది కూచిపూడి నృత్యాలు, విజయవాడకు చెందిన 25 మంది హేమంత్ బృందం కూచిపూడి, జానపద ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ఉదయం, సాయంత్రం అమ్మ వారి విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. విజయ నర్తనం కార్యక్రమాన్ని విజయవంతంగా నడుపుతున్న మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు లభిస్తున్న అభినందనలు. కార్యక్రమంలో ఇంచార్జ్ కమిషనర్ మోస్మి గనియ, ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో వెంకటేశ్వర్లు,కూటమి నాయకులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొండపల్లి లో వైభవంగా దుర్గమ్మకు సామూహిక కుంకుమ పూజలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 26 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పట్టణంలోని బొడ్డురాయి మార్కెట్ సెంటర్ యూత్ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఐదో రోజు శుక్రవారం దుర్గమ్మ.. శ్రీ మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మ వారి ప్రసాదాలు అందజేశారు.





వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలుచోట్ల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 30 న ప్రధాని మోడీ జీవన ప్రయాణాన్ని వర్ణిస్తూ అపూర్వ ప్రదర్శన

**కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వెల్లడి**





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 26 (వార్తాప్రభ)**:ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవా పక్షం కార్యక్రమాల భాగంగా "మేర దేశ్ పెహలే ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్ర మోడీ" పేరిట ప్రత్యేక ప్రదర్శన కోసం సన్నాహక సమావేశం శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని కిన్నెర గ్రాండ్ రెసిడెన్సీలో రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ జీ,మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు,కార్పొరేటర్లు మరియు మోర్చా నాయకులు పాల్గొని ప్రదర్శన ఏర్పాట్లు,ప్రచార వ్యూహం,స్వచ్ఛంద కార్యకర్తల సమన్వయం వంటి అంశాలపై సమగ్ర చర్చ జరిపారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 30 వ తారీకున,హైటెక్స్ ఎక్సిబిషన్ సెంటర్ లో "మేరా దేశ్ పహలే – ది అన్ టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్ర మోదీ" పేరిట ప్రధాని మోదీ జీవిత ప్రయాణాన్ని వర్ణిస్తూ రూపొందించిన ఓ అపూర్వమైన ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు.హైటెక్స్ ప్రదర్శనలో మోడీ బాల్యం, రాజకీయ జీవితం,దేశ అభివృద్ధిలో ఆయన చేసిన కృషి పై డిజిటల్ ఎగ్జిబిషన్,ఫోటో గ్యాలరీ,వర్చువల్ ప్రెజెంటేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ జీ, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాసరెడ్డి,జిల్లా అధ్యక్షులు మల్లా రెడ్డి,లంకాల దీపక్ రెడ్డి,భరత్ గౌడ్,రంగారెడ్డి జిల్లా అర్బన్ మాజీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి సీనియర్ నాయకులు అంజన్ కుమార్ గౌడ్,కాంత రావు,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు మహిపాల్ రెడ్డి,బోల్గాం యశ్పాల్ గౌడ్,సేవా పక్షం జిల్లా ఇన్‌ఛార్జ్ రాధాకృష్ణ యాదవ్,వివిధ డివిజన్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,మోర్చా నాయకులు తదితరులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే ప్రజా పాలన..

*ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారునికి అందజేసిన..*
*మాజి డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,*
*జెఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుమల్లెపూల శ్రీకాంత్ యాదవ్*



**జవహర్ నగర్, సెప్టెంబర్ 26:(వార్తా ప్రభ)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు ప్రజల వద్దకే ప్రజాపాలనలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారం తో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లక్ష్మీ నరసింహ కాలనీ కి చెందిన ఆకోజు నాగచారి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును వారి ఇంటి వద్దకే వెళ్లి మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ లతో కలసి అందచేసిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బూడిద వెంకటేష్ , కె. రాజు యాదవ్, కే. కే చారి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు,

*ఘన నివాళులర్పించిన నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి,*



**కీసర, నాగారం, సెప్టెంబర్ 26:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపాలిటీ విజయపురి కాలనీలో దోబీ ఘాట్ ఆవరణంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస రెడ్డి విచ్చేసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలను వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నం రాజ్ రజక సేవా సంఘం, నాగారం అన్నం రాజు నరసింహ,రాములు, వెంకటేష్, శ్రీనివాస్, గంగయ్య, రవికుమార్, హరిబాబు, గణేష్, అర్జున్, నరేష్, మరియు రజక సోదరులుచాకలి ఐలమ్మ జయంతి వేడుకలలో పాల్గొనడం జరిగింది.

## ఆధార్‌లో తప్పొప్పులను సరిజేసుకోండి...



**గుడ్లవల్లేరు,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు గ్రామ పంచాయితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రంలో తమ ఆధార్ కార్డుల్లోని తప్పొప్పులను ప్రజలు సరిజేసుకోవాలని గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు కోరారు. శుక్రవారం ఆధార్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆధార్ కార్డులో డేట్ ఆఫ్ బర్త్, ఇంటి పేరు, అడ్రసు, వయసు, ఫోన్ నెంబర్ వంటి అంశాలను సరిజేసుకునేందుకు ఈ కేంద్రం ఉపయుక్తమవుతుందని నరసింహారావు తెలిపారు.

## పార్టీలకు అతీతంగా యూరియాను సరఫరా

**-గుమ్మడిదూరు సొసైటీ చైర్మన్ పొందూరు నాగేశ్వరరావు.....**



**పెనుగంచిప్రోలు, సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని గుమ్మడిదూరు సొసైటీ కార్యాలయం లో శుక్రవారం వెల్లుర్తిపాడు గ్రామస్తులకు ప్రత్యేకంగా యూరియాని సరఫరా చేశారు.కూటమి ప్రభుత్వ రైతుల ప్రభుత్వంగా రూపొందించిన వేళ నుంచి పార్టీలకు అతీతంగా యూరియా ను గుమ్మడిదూరు సొసైటీ చైర్మన్ పొందూరు నాగేశ్వరరావు సరఫరా చేశారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ పొందూరు నాగేశ్వరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పార్టీలకతీతంగా కూటమి నేతలందరూ పనిచేస్తారని రైతులందరూ కూడా పంటను పండించి రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చెయ్యాలని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు సకాలంలో యూరిన్ సరఫరా చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి సభ్యులు పొందూరు శ్రీనివాస తెలుగు యువత అధ్యక్షులు సామినేని సైదేశ్వర రావు యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సొసైటీ సిబ్బంది, గుమ్మడిదూరు గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు రాచవుల ఆంజనేయులు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ ఆర్దల రమేష్ బాబు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పంట నమోదు ప్రక్రియను పరిశీలించిన ఆర్డిఓ



**కంకిపాడు,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** మండలంలోని కోలవెన్ను గ్రామంలో ఆర్డిఓ అధికారి హేలా షారోని ఆకస్మికంగా పర్యటించారు. పంట నమోదు విధానాన్ని పరిశీలించి. గ్రామంలోని మండలం మొత్తం ఈ క్రాప్ పంట నమోదు ప్రక్రియ ఏ విధంగా జరుగుతుంది ఎంత శాతం జరిగింది ,వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల వ్యవసాయ అధికారి ఉషారాణి మండలంలో ఈ పంట నమోదు 82 శాతం పూర్తయిందని మిగిలిన పంట నమోదు త్వరగా పూర్తి చేస్తామని తెలియజేశారు. అనంతరం గ్రామంలోని రైతులతో మాట్లాడి పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భవన్నారాయన, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## భక్తిప్రపత్తులతో కొండలమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు...





**గుడ్లవల్లేరు,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థాన సన్నిధి శుక్రవారం దసరా నవరాత్రుల్ని పురస్కరించుకుని భక్తజనం భక్తిప్రపత్తులతో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారికి సహస్రనామార్చన, శీఘ్ర వివాహమునకు కుజదోష పరిహారమునకు, శ్రీ అమ్మవారి మూల మంత్ర హవనములు జరిగాయి. ఉదయం రకముల ఫలరసాలతో పంచామతములతో, సుగంధ ద్రవ్యాలతో శ్రీ అమ్మవారికి అభిషేకము చేపట్టారు. అనంతరం లక్ష కుంకుమార్చన పూజ నిర్వహించారు. దేవస్థాన ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, మాజీ సర్పంచి కొడాలి రామరాజు, దేవస్థాన సభ్యులు తూము రాజ్యలక్ష్మి, గుడ్లవల్లేటి వాణి, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామలా దేవి, ఎక్స్%-% అఫీషియో మెంబర్ శ్రీ రుద్రపాక శరశ్చంద్ర శివ సంతోష్ శర్మ సామూహిక కుంకుమ పూజ, హెూమాల్లో పాల్గొన్నారు. అలాగే డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో అమ్మవారికి ఊంజల సేవను నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# వైభవంగా శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు









**గుడివాడ,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** పట్టణంలో శరన్నవరాత్ర మహోత్సవాల సందర్భంగా పలు దేవాలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. ఈ సందర్భంగా అనేక దేవాలయాలకు పెద్ద ఎత్తున విద్యుత్ దీపాలతో దేవతామూర్తుల చిత్రాలతో పెద్ద ఎత్తున అలంకరించారు. విద్యుత్ దీప కాంతులతో ఆలయాలు శోభిల్లుతున్నాయి. అంతే కాకుండా భారీ స్థాయిలో పందిళ్లు వేసి దేవత విగ్రహాలను ఏర్పాటు చేశారు. రోజుకొక విధంగా అమ్మవారికి చేస్తున్న అలంకారాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. పట్టణంలో అతి ప్రాచీనమైన శ్రీ గంగాపార్వతీ సమేత శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానము నందు జరుగుతున్న శ్రీ దేవీ శరన్నవరాత్ర మహోత్సవములు భాగంగా అమ్మవారు శుక్రవారం శ్రీ గజలక్ష్మి దేవి విశేష అలంకారములో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటి చైర్మన్ పట్టపు చిన్న, కమిటి సభ్యులు, కార్యనిర్వహణాధికారి కె.వి. గోపాలరావుల నేతృత్వంలో అమ్మవార్కి ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్థానిక గౌరీశంకరపురం లోని శ్రీ గౌరీశంకర స్వామివారి దేవస్థానము నందు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి గాను భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానము కమిటి చైర్మన్ నెరుసు సుభాష్ చంద్రబోసు, కార్యనిర్వహణాధికారి కందుల వెణుగోపాలరావు, ట్రస్టీలు, పట్టణ ప్రముఖులు, ఆలయ అర్చకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. పాత గుడివాడ -కాకర్లవీధిలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానములో ఘనంగా జరుగుతున్న శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలల్లో భాగంగా అమ్మవారు శ్రీ ధనలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మ వార్కి విశేషపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి కమిటి చైర్మన్ అంగడాల సతీష్, కమిటి సభ్యులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కెవి గోపాలరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. జగన్నాధపురం -పాటిమీద వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో గత 4రోజులుగా జరుగుతున్న శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవలల్లో భాగంగా అమ్మవారు శ్రీ ధనలక్ష్మిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ క్రమంలో అమ్మ వార్కి విశేషపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటి చైర్మన్ లింగం చిట్టిబాబు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కెవి గోపాలరావు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు. నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో దర్శనమీచ్చిన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రేపు శనివారం ప్రత్యేకంగా అమ్మవారు శ్రీ వైష్ణవి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు హరిబాబు, ఈవో గంగు శిరీష లు తెలియజేశారు. ఉత్సవ వేడుకలను దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు డి మహాలక్ష్మి, కే ప్రభు, ఎం రాముడు, బి శ్రీదేవి, ఏ విజయ కుమారి, బి జయలక్ష్మి లు పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

## వాసవి క్లబ్ వనిత విదర్భపురి గుడివాడ క్లబ్ సేవలు అభినందనీయం





**గుడివాడ,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** వాసవి క్లబ్ వనిత విదర్భరి గవర్నర్ అన్నం సాయి సునీత విజిట్ సందర్భంగా గుడివాడ క్లబ్ తరఫున అమ్మవారికి చీర, పసుపు కుంకుమ, గోవులకు దాన, గవర్నర్ 49 సంవత్సరం లోకి అడుగు పెడుతున్న సందర్భంగా గుడివాడ క్లబ్ తరఫున సేవలు పెద్ద ఎత్తున నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి గుడికి ఐసి ఆఫీసర్ తాత రజనీకుమారి, ఆనందరావు దంపతులు రు|| 25116/- లు కళ్యాణ మండపం అభివృద్ధి నిమిత్తంగా మరియు పేద మహిళలకు పట్టుచీర కళ్యాణ నిమిత్తం ఇచ్చారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు 25కుర్చీలు రెండు 7.5 (4000) స్టీల్ ప్లాస్కులు.. అలాగే పేద విద్యార్థులకు 17,500 రూపాయలు చదువు నిమిత్తం ఇచ్చాము. కెసిజిఎఫ్ లు మరియు దివ్యాంగులకు నెలవారి సరుకులు ఇచ్చాము. బతుకమ్మ కాంపిటీషన్స్ పెట్టి విజేతలకు సుమారుగా 5000 /ఇచ్చాము. బతుకమ్మ సంబరాలు చేశాము. హౌసీ మరియు లక్కీ డిపి ప్రోగ్రామ్స్ నిర్వహించాము. ఈ కార్యక్రమానికి గవర్నర్ అన్నం సాయి సునీత వచ్చి అన్ని కార్యక్రమాలను తిలకించి సేవా కార్యక్రమాల్లో పాల్గొని బతుకమ్మ సంబరాలు ఆనందంగా పాల్గొని మా కార్యక్రమాలను దిగ్విజయం చేసినందుకు క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కార్యవర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు.. ఇటువంటి మంచి కార్యక్రమాలలో మీరందరూ పాల్గొనాలని మీ అందరికీ దసరా శుభాకాంక్షలుతో ఆ వాసవి మాత కృపాకటాక్షాలు మీ కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని వాసవి క్లబ్ వనిత విదర్భపురి ప్రెసిడెంట్ చలువాది లక్ష్మి సురేఖ, సెక్రటరీ బోండా నాగవల్లి, ట్రెజరర్ గోకవరపు రోహిణి లు ఆకాంక్షించారు.

## మాజీ సీఎం పట్ల బాధ్యత రహితంగా మాట్లాడటం సభను అగౌరపరచడమే !

**● వైయస్ జగన్ పై ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కృష్ణాజిల్లా యువజన విభాగం అధ్యక్షులు మెరుగుమాల కాళీ..**



**గుడివాడ,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** బాలకృష్ణను మించిన సైకో మరొకరు లేరు. వైఎస్ జగన్ కు బాలకృష్ణ క్షమాపణ చెప్పాలి. చిరంజీవిని చూసి బాలకృష్ణ ఓర్వలేకపోతున్నారు. చిరంజీవి ఆధ్వర్యంలో సినీ బృందాన్ని వైఎస్ జగన్ ఎంతో ఆప్యాయంగా గౌరవించారు. చిరంజీవి అధ్యక్షతన జరిగిన సమావేశం బాలకృష్ణకి నచ్చకపోవటం, అసెంబ్లీ సమావేశాల్లో చిరంజీవి గారిని కించపరుస్తూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని సైకో అని హేళనగా మాట్లాడారు. బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను చిరంజీవి ప్రకటన ద్వారా ఖండించడానికి స్వాగతించారు, సినీ ఇండస్ట్రీలో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి తద్వారా వీర సింహారెడ్డి, వాల్తేరు వీరయ్య సినిమాలకు డిస్ట్రిబ్యూటర్లకు నిర్మాతలకు నష్టం జరగకుండా చూసిన వ్యక్తి చిరంజీవి. చాలా సౌమ్యమైన వ్యక్తి స్వయంకృషితో పైకి వచ్చిన చిరంజీవి సినీ ఇండస్ట్రీకి ఎప్పటికీ పెద్దగా ఉన్న ఒక్క అడుగు తగ్గే ఉంటారు. గత 40 సంవత్సరాలుగా మీకు మీ కుటుంబానికి చిరంజీవి అంటే ఎంత అక్కసో ప్రజలు చూశారు. మానసిక వికలాంగులుగా ఉన్న మీరు ఎమ్మెల్యేగా అనర్హులు మెంటల్ సర్టిఫికెట్ ఉన్న వాళ్లకి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇవ్వకూడదు. నాడు నేడు కింద పాఠశాలలను బాగు చేసి, విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి తల్లులు ఖాతాలో అమ్మఒడివేసి, 17 మెడికల్ కాలేజీలను నిర్మించి, రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలని తప్పిస్తున్న వ్యక్తిని మీరు సైకో అని సంబోధించడం చాలా బాధాకరం. బాలకృష్ణ మానసిక స్థితిని పరీక్షించాలని చిరంజీవి, పవన్ కళ్యాణ్, చంద్రబాబు మీదున్న కోపాన్ని వైఎస్ జగన్ మీద చూపిస్తే ఎలాగంటూ ప్రశ్నించారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన బుద్ధి చెప్తాం. మీరు అన్న వ్యాఖ్యలను అసెంబ్లీ రికార్డ్స్ నుండి తొలగించి, రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి, లేదంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలను కలుపుకొని అసెంబ్లీ ముట్టడి చేస్తాం అని వైఎస్‌ఆర్సిపి కృష్ణ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు విక్టర్, అద్దేపల్లి పురుషోత్తం, షేక్ సయ్యద్, అడపా హర్ష, జ్యోతుల మణికంఠ, గంటా సురేష్, కలపాల కిరణ్, పుల్లేటికుర్తి కృష్ణారావు, షేక్ దాదా తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం

**-పర్యావరణ పరిరక్షణ మన అందరి లక్ష్యం - ఐ డి ఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల**



**కాకినాడ,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు తెలియజేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాల మైదానం సమీపంలో కాకినాడ ఐడిఎ ,ఆదిత్య కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యా ర్థులను ఉద్దేశించి అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పర్యావరణాన్ని పరిశుభ్రంగా,ఆరోగ్యంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని అప్పుడే మనం రోగాల బారిన పడకుండా ఉండగలమని, పర్యావరణ ఆరోగ్య పరిరక్షణ ద్వారా భవిష్యత్తు తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని అందించవచ్చని తెలిపారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26 న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటారని, మన ఆరోగ్యం, పర్యావరణ ఆరోగ్యం ఒకదానితో ఒకటి చాలా లోతుగా ముడిపడి ఉంటాయని అన్నారు. ఈ సంవత్సరం నేపథ్యం పర్యావరణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మానవ ఆరోగ్యాన్ని రక్షించడానికి కృషి చేయాలని ఈ రోజు మనకు గుర్తు చేస్తుందని, మొక్కలు నాటడం, కాలుష్యాన్ని తగ్గించడం, నీటిని సంరక్షించడం వంటి చర్యల ద్వారా మనం పర్యావరణ ఆరోగ్యానికి దోహదపడవచ్చని అన్నారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పరిసరాలు ఉన్నప్పుడే మనుషులు ఆరోగ్యంగా జీవించగలుగుతారని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు, డి అశ్విని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసిపి సీనియర్ నాయకులు ఆంజనేయ ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు



**గుడివాడ,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** వైసిపి పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల మధ్య కేకు కట్ చేసిన కొంకితల ఆంజనేయ ప్రసాద్.. శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి కొడాలి నాని, పలువురు నాయకులు మరియు కార్యకర్తలు.. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పార్టీలో ఉంటూ అనేక సేవలు అందించి, పార్టీ కొరకు అహర్నిశలు శ్రమించి, నిబద్ధత గల మంచి నాయకుడు ఆంజనేయ ప్రసాద్ అన్నారు. అటువంటి నాయకులు వైసిపి పార్టీకి ఎంతో అవసరమని ఆయన రాజకీయంలో మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. భగవంతుని ఆశీస్సులతో ఆయన భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్ల శ్రీను కృష్ణా జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మెరుగు మాల కాళీ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు విక్టర్, చింతల భాస్కర్ రావు, అద్దేపల్లి పురుషోత్తం, షేక్ సయ్యద్, అడపా హర్ష, జ్యోతుల మణికంఠ, సింహాద్రి రాంబాబు, గంటా సురేష్, కలపాల కిరణ్, పుల్లేటి కుర్తి కృష్ణారావు, బాజీ, షేక్ దాదా, చుండూరి శేఖర్, వెంపల అప్పారావు, చుండి బాబి, రమీజా, మూడేడ్ల ఉమా, హారిక, సురేఖ, సునీతా, సంధ్య, రాణీ మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీధి వ్యాపారుల సంక్షేమం కోసమే 'లోక్ కళ్యాణ్ మేళా



**గుడివాడ,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** శుక్రవారం గుడివాడ పురపాలక సంఘం పరిధిలో కైకాల కళా మందిరం లో లోక్ కళ్యాణ్ మేళ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క మేళాలో కేంద్రము ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2.0 పథకం కు సంబంధించి పి ఎం స్వామి ది లబ్ధిదారులు గతంలో లోన్స్ శాంక్షన్ అయ్యి గ్రౌండ్ కాని వారు అలాగే బ్యాంకులో అప్లికేషన్ ఉండి లోన్ శాంక్షన్ కానివారు మరియు బ్యాంకు నుండి అప్లికేషన్స్ రిజెక్ట్ అయిన వారు అలాగే ఈ సంవత్సరం 2.0 పథకం ద్వారా కొత్తగా అప్లై చేసుకునే లబ్ధిదారులు హాజరు అయ్యారు. ఈ యొక్క కార్యక్రమం ద్వారా చిరు వ్యాపారులు పీఎం స్వామి ద్వారా మొదటి విడత 15వేల రూపాయలు రెండవ విడత 20 నుంచి 25 వేల రూపాయలు మూడో విడత 50వేల రూపాయలు రుణాలను పొందవచ్చు అని ఈ యొక్క తీసుకున్న రుణాలను సక్రమంగా వినియోగించుకొని వారి యొక్క కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అందరూ తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఏసి శ్రీనివాసరావు ఏసిపి ఏసుబాబు అలాగే మెప్మా ఏవో జగదీష్ ఇండియన్ బ్యాంకు మేనేజర్ పృథ్వీరాజ్ యూపీఐ మేనేజర్ దుర్గాప్రసాద్ టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు సీఎం యమ్, సీ.ఓ లు ఆర్.పి లు టిఎల్ఎఫ్ ఓబీ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రైనేజీపనుల పరిశీలించిన డిసి చైర్మన్ పోతన స్వామి



**పెడన,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గూడూరులో పశువుల ఆసుపత్రి దగ్గర నుంచి కొల్లు వారి వీధి ఆంజనేయ స్వామి దేవాలయం వరకు జిల్లా పరిషత్ నిధులు 30 లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను డిసి చైర్మన్ పోతన స్వామి శుక్రవారం నాడు పరిశీలించారు. పనులు నాణ్యత ప్రమాణాలతో జరగాలని సూచించారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు ఎన్ ఏ బేగ్ పోతన రామోజీ విజయ్ పంచాయతీ ఈవో భాస్కరరావు సచివాలయ సిబ్బందితో కలిసి పరిశీలించారు

## ఐసిడిఎస్ ఆధ్వర్యాన పెడన పట్టణంలో పోషణ మాసోత్సవం



**పెడన,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** ప్రాజెక్టు పరిధిలో పోషణ మాసోత్సవాలు ఉత్సవాలు విజయవంతంగా జరుగుతున్నాయని బంటుమిల్లి ప్రాజెక్ట్ సి డి పి ఓ సముద్రవేణి అన్నారు.పెడన పట్టణంలోని భట్టా జ్ఞాన కోటయ్య జిల్లాపరిషత్ హైస్కూల్ లో శుక్రవారం నాడు ఎనిమిదివ రాష్ట్రీయ పోషణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐసిడిఎస్) బంటుమిల్లి ప్రాజెక్ట్ పరిధిలోఈ కార్యక్రమాలు 10 వరోజు అవగాహనా సదస్సు ఏర్పాటు చేసారు. 1,20,21,22,23,18 వార్డులకు సంబంధించి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పోషణ తో పలు విషయాల మీద వివరించి చెప్పారు.ముఖ్యంగాగర్భిణులు బాలింతలు విషయంలో ఆహారపు అలవాట్లు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చెపుతున్నారు సూపర్ వైజర్ పిట్ల కల్పవల్లి తో పాటు కొసనం కరుణ కుమారి వైద్య ఆరోగ్య సిబ్బంది పలు విషయాల పై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎం ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయకండి -ఏఎంసి చైర్మన్ పొనకళ్ళ నవ్య శ్రీ

-కొత్త చంద్రగూడెం గ్రామంలో "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్







**మైలవరం,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** ఆడ బిడ్డలు ఆరోగ్య పట్ల అశ్రద్ధ చేయొద్దని మైలవరం ఏఎంసి చైర్మన్ పొనకళ్ళ నవ్య శ్రీ అన్నారు."స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా మండలం లోని కొత్త చంద్రగూడెం గ్రామంలో చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్.ప్రియాంక ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామం లో ఆరోగ్యం,పోషకాహారం,మానసిక ఆరోగ్యపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఏఎంసి చైర్మన్ పొనకళ్ళ నవ్య శ్రీ మాట్లాడుతూ బలమైన కుటుంబంలో ఆరోగ్యకరమైన మహిళలదే కీలక పాత్ర అన్నారు.డాక్టర్ జి.ప్రియాంక మహిళలకు క్యాన్సర్,డయేరియా మరియు ఇతర వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు.అనంతరం చంద్రగూడెం-2 లో ఉన్న గర్భిణీ లకు సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. టీబీ పేషెంట్లకు పౌష్టిక ఆహార కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మైలవరం మండల జనసేనపార్టీ అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య,చంద్రగూడెం గ్రామ పిఎసిఎస్ చైర్మన్ మోర్ల వెంకట రోశాలు,జనసేనపార్టీ గ్రామ అధ్యక్షులు ఏ.శివరాం ప్రసాద్, జనసేన నాయకులు కూసుమంచి కిరణ్ కుమార్, గ్రామ టీడీపీ నాయకులు, గ్రామ కమ్యూనిటీ హెల్త్ సిబ్బంది,గ్రామ అంగన్వాడీ కార్యకర్తలు, ఆషా వర్కర్స్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏపీ శాసన సభలో పెట్టుబడులు, ఉద్యోగాలు, లాజిస్టిక్స్ పై సీఎం చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

వచ్చాక యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేశాం. పోర్టులను అనుసంధానించేలా రహదారులను అభివృద్ధి చేయటమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. దేశంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానించేందుకు చేపట్టిన గోల్డెన్ క్వాడ్రిలేటరల్ దేశానికే మణిహారంగా నిలిచింది. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో 14,966 కిలోమీటర్ల రహదారులను రూ.4500 కోట్లతో త్వరలోనే చేపడతాం. జాతీయ రహదారులు రూ.1.50 లక్షల కోట్ల ప్రాజెక్టులు రాష్ట్రంలో జరుగుతున్నాయి. జాతీయ రహదారుల విషయంలో దేశంలో రెండో స్థానంలో ఏపీ ఉంది. రాష్ట్రంలో ప్రతీ 1000 చదరపు కిలోమీటర్లకు 53 కిలోమీటర్ల మేర జాతీయ తహదారులు ఉన్నాయి. ప్రతీ లక్ష మందికి 17 కిలోమీటర్ల జాతీయ రహదారులు రాష్ట్రంలో ఉన్నాయి. హైస్పీడ్ రోడ్ కారిడార్ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిని మరో స్థాయికి తీసుకెళ్తాయి. హైదరాబాద్- అమరావతి- చెన్నై-బెంగుళూరు నగరాలను కలుపుతూ ఎలివేటెడ్ హైస్పీడ్ కారిడార్ (బుల్లెట్ ట్రైన్) ప్రాజెక్టు కూడా వస్తుంది. విశాఖ రైల్వే జోన్ ప్రాజెక్టును కూడా కూటమి ప్రభుత్వం వచ్చాకే భూమి ఇచ్చి ప్రారంభింపచేశాం. దీనికి ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియచేస్తున్నా. గత ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టు పట్టించి ఇబ్బందులు తెచ్చింది. నేషనల్ హైవేలు, రైల్వే స్టేషన్ల ప్రాజెక్టులపై స్థానిక ప్రజాప్రతినిధులు కూడా శ్రద్ధ పెట్టాలి. అవి మనవి కావని అశ్రద్ధ చేయొద్దు. వీటి వల్ల స్థానిక ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయి. రూ. 2.50 లక్షల కోట్ల మేర లాజిస్టిక్స్ పై ఖర్చు పెట్టేందుకు అవకాశం ఏర్పడుతుంది." అని ముఖ్యమంత్రి చెప్పారు.

**వచ్చే ఏడాదికి కొత్త పోర్టులు, ఎయిర్ పోర్టులు సిద్ధం..** "1053 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతంలో 1 మేజర్ పోర్టు ప్రస్తుతం ఉంది. 5 ఆపరేషనల్ నాన్ మేజర్ పోర్టులు రాష్ట్రంలో ఉన్నాయి. 4 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు నిర్మాణంలో ఉన్నాయి. ప్రస్తుతం 182 మిలియన్ టన్నుల కార్గోను మన పోర్టులు హ్యాండిల్ చేస్తున్నాయి. కొత్తగా అందుబాటులోకి వచ్చే 4 పోర్టులు మరో 100 మిలియన్ టన్నుల కార్గోను రవాణా చేసేందుకు ఆస్కారం ఉంది. దుగరాజపట్నం వద్ద షిప్ బిల్డింగ్ సెంటర్ రాబోతోంది. మూలపేట, రామాయపట్నం, మచిలీపట్నం పోర్టులు వచ్చే ఏడాది నాటికి అందుబాటులోకి వస్తాయి. అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా పెద్ద ఎత్తున కార్గో రవాణాకు ఆస్కారం ఉంది. కాకినాడ, ఏలూరు కాలువలను అనుసంధానిస్తే అంతర్గత జల రవాణా మార్గాలు అందుబాటులోకి వస్తాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 6 ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు ఉన్నాయి. గత ప్రభుత్వం భోగాపురం ఎయిర్ పోర్టును పక్కన పెట్టేసి ప్రాజెక్టును వదిలేసింది. 2026 ఆగస్టు నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు ఆపరేషనల్ ఎయిర్ పోర్టుగా మారుతుంది. అక్కడే మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాలింగ్ కేంద్రం కూడా వస్తుంది. తద్వారా ఉత్తరాంధ్రకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఎయిర్ పోర్టు నెట్వర్క్ ను విస్తరించటం ద్వారా లాజిస్టిక్స్ కనెక్టివిటీని పెంచాలన్నది మా ప్రభుత్వ లక్ష్యం. అమరావతి ఎయిర్ పోర్టు నిర్మిస్తాం, అలాగే రాష్ట్రంలో కుప్పం, దగదర్తి, ఒంగోలు, తుని, శ్రీకాకుళంలోనూ ఎయిర్ పోర్టులు రానున్నాయి.

# ఏవీ స్వామిని సత్కరించిన సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ




**హైదరాబాద్,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** మల్కాజిగిరి హనుమాన్ పేట లో ద సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కొత్తగా నిర్మించిన మల్టీ స్టోర్డ్ బిల్డింగ్ ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఖాతాదారులు ఏవీ స్వామిని సొసైటీ చైర్మన్ ఎం . ఎస్. ఆర్. వీ ప్రసాద్ , మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్ర కుమార్ , హనుమాన్ పేట సొసైటీ మేనేజర్ పీరాన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

# ఆక్వా రైతులందరూ తప్పనిసరిగా అప్సడా పర్మిషన్ తీసుకోవాలి..

-రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు.



**కలిదిండి,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో ఫిషరీస్ అధికారులు ఏర్పాటు చేసిన ఆక్వా రైతుల అవగాహన సదస్సులో పాల్గొని శ్రీనివాసరావు మాట్లాడుతూ చేపలు రొయ్యలు సాగు చేస్తున్న ఆక్వా రైతులు ప్రతి ఒక్కరు ఆక్వాకల్చర్ అభివృద్ధి అథారిటీ చట్టం 2020(అప్సడా) ప్రకారం పర్మిషన్ తీసుకుని కరెంటు సబ్సిడీ మరియు ఆక్వా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి గంగా శంకర్ విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ పొడేటి రాంబాబు డీసీ వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహం ఆక్వా రైతులు తిరుమాని పాండురంగారావు. దున్నా సత్యనారాయణ. తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు. తదితరులు పాల్గొన్నారు.

# దేశ 'ఏరోస్పేస్ రాజధాని'గా తెలంగాణ

● రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

(మొదటిపేజీ తరువాయి)

ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తరపున తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్తు ప్రణాళికలపై సలహాలు, సూచనలు స్వీకరించారు. 'రాష్ట్రంలో ఏరోస్పేస్ ఎకోసిస్టం బలోపేతానికి 60 ఏళ్ల కిందటే బలమైన అడుగులు పడ్డాయి. ఇప్పుడా ఫలితాలు మన కళ్ల ముందు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌లో ఇప్పటికే 30కి పైగా ఏరోస్పేస్ %డ% డిఫెన్స్ ఓఈఎంఎస్ లు, వేయికి పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. డీఆర్డీవో, హాల్, జీఎంఆర్, టాటా, అదానీ ఎల్బిట్, సాఫ్రాన్, బోయింగ్- టీఏఎస్ఎల్ జేవీ వంటి దిగ్గజ సంస్థల కార్యకలాపాలకు కేంద్రంగా ఉంది. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ రూ. 28,000 కోట్లకు పైగా ఉంది. అంతర్జాతీయ స్థాయిలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుంటూనే దేశ ఏరోస్పేస్ రాజధానిగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఈ ప్రక్రియలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తు న్నాం' అని వివరించారు. 'పారిశ్రామికాభివృద్ధి, అనుమతుల్లో జాప్యం తలెత్తకుండా అధికారులు, పారిశ్రామికవేత్తలు, నిపుణులతో కూడిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను త్వరలో ఏర్పాటు చేస్తాం. ఏరోస్పేస్ రంగంలో స్కిల్డ్ వర్కర్స్ కొరత తీవ్రంగా ఉంది. ఈ సమస్యను అధిగమించేందుకు రాష్ట్రంలోని ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను దత్తత తీసుకోవాలని ఇక్కడికొచ్చిన పారిశ్రామికవేత్తలను కోరుతున్నా. మీ సహకారంతో తెలంగాణ యువతను డిజైన్, ఏవియానిక్స్, కాంపోజిట్స్, డిజిటల్ ట్విన్ టెక్నాలజీ తదితర అధునాతన రంగాల్లో అత్యుత్తమ మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని వివరించారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, హెచ్ సీ రోబోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డా.రాధాకృష్ణ, ఫిక్కీ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ హెడ్ రాజీవ్ జూలకంటి, కో-చైర్మన్ జయదేవ్ మీలా, దిగ్గజ ఏరోస్పేస్ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కళలకు పూర్వ వైభవం...



**గుడ్లవల్లేరు,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** దేవస్థానాల్లో దసరా నవరాత్రుల్లో ప్రదర్శించే కళలకు పూర్వ వైభవం వస్తోంది. మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో దసరా నవ రాత్ర మహోత్సవాల్ని పురస్కరించుకుని ప్రదర్శించిన నాటక, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులకు మానసికోల్లాసం కలిగించాయి. గుడివాడ పాదర్తి సిస్టర్స్ వారిచే కూచిపూడి నత్యప్రదర్శన, చిన్నాపురం శ్రీ బాలసరస్వతి నాట్యమండలి వారిచే బాలనాగమ్మ అను పౌరాణిక నాటకం వంటి కార్యక్రమాలు భక్తుల్ని అలరించాయి. భోగిరెడ్డిపల్లి శ్రీ నాగసాయి మహిళా భక్త సమాజం వారిచే భజన, గుడివాడ శ్రీ విజయ దుర్గా భజన సమాజం వారిచే భజన, తరకటూరు శ్రీ విఘ్నేశ్వర భజన సమాజం వారిచే భజన కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం కళాకారుల్ని దేవస్థాన ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, మాజీ సర్పంచి కొడాలి రామరాజు, దేవస్థాన సభ్యులు సన్మానించారు.

# మహిళలు ఆరోగ్యంగా ఉండాలనేది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం



**కంకిపాడు,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు లోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు స్వస్తినారి స్వశక్తి పరివార్ ఆరోగ్య సిబ్బంది కార్యక్రమాన్ని సిహెచ్ చైర్మన్ దివి రోహిని అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు బోడే ప్రసాద్ సతీమణి బోడె హేమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని భావించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాలుగా గ్రామాల్లో వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి ఉచితంగా వివిధ రకాల పరీక్షలు, ఉచితంగా మందులు అందజేస్తున్నారని తెలిపారు. పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు, అనంతరం హాస్పటల్ సదుపాయాలను పరిశీలించి, రోగులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నీరు రాజ్యలక్ష్మి, సిడిపిఓ సుకన్య, సుకన్య సిడిపిఓ సూపర్వైజర్ అన్నామని, సిహెచ్సి డైరెక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరవనిత స్త్రీ శక్తి, ధైర్యం, ఆత్మవిశ్వాసానికి ప్రతీక చాకలి ఐలమ్మ

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ 130'వ జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు.కూకట్ పల్లీ రజక సంఘం ఆధ్వర్యంలో తూర్పు కమాన్ (గావిన్) వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఆమె విగ్రహానికి పూలమాల నుంచి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారి ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమంలో పాల్గొన్నందుకు రాజేశ్వరరావుకు కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూచాకలి ఐలమ్మ తెలంగాణలో స్త్రీ శక్తి, ధైర్యం, ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని, ఆమె పోరాట స్ఫూర్తిని ఈ తరం యువతకు మార్గదర్శకమని, బలహీన వర్గాల కోసం, సమాజ హక్కుల కోసం ఆమె చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, మనమంతా ఆమె స్ఫూర్తిని అనుసరించాలని,ఆమె పోరాట స్ఫూర్తి తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి.ఆమె బలిదానం ప్రతి తరానికి మార్గదర్శకం.నేడు తెలంగాణ సమాజం స్త్రీ శక్తి, ధైర్యం,సమానత్వం,న్యాయం కోసం కదిలే ప్రతి క్షణంలో చాకలి ఐలమ్మ జ్ఞాపకం ఉజ్వలంగా నిలిచిపోతుందని ఆయన కొనియాడారు.

# అమ్మవారికి వెండి వస్తువులు బహుకరణ.



**కాకినాడ,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** దసరా ఉత్సవాలలో శ్రీ బాలాత్రిపురసుందరి అమ్మవారి దేవస్థానంలో దసరా ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఈసంవత్సరం 11రోజులు ఉత్సవాలు జరుగనున్న సందర్భంగా శుక్రవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కొత్త కరెన్సీ నోట్లతో అమ్మవారి గర్భాలయం అలంకరించారు. శుక్రవారం కావడంతో భక్తులు బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పు కావడంతో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. అప్పన హరిదత్త కుమార్ దంపతులు అమ్మవారికి రూ.75వేలు విలువగల వెండి సింహ పంచహారతి కుందే,17బిల్వ దళాలతో కూడిన వెండి నక్షత్రమాల బహూకరించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి బాబ్జి, ఈవో వీర్రాజు చౌదరి వీరిని అభినందించి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజే శారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నందున దేవాదాయ శాఖ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. దాతల సహకారంతో ప్రసాద వితరణ చేశారు.

# అమ్మవారు విగ్రహ కమిటీకి లంక లితీష్ విరాళం అందజేత

-రూ.5వేలు విరాళం అందజేసిన లితీష్



**మైలవరం,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** దేవీ నవరాత్రులను పురస్కరించుకొని మైలవరం పట్టణంలో బొగ్గుల బట్టి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహ కమిటీకి తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ శుక్రవారం రూ.5వేలు విరాళంగా అందజేశారు. అనంతరం లితీష్ పూజా కార్యక్రమంలో పాల్గొ న్నారు.రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని,అమ్మవారి దీవెనలు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు లితీష్ తెలిపారు.మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో తన వంతు సహాయంగా 5000 రూపాయలను విరాళంగా అందజేసినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రెటరీ దూరు బాలకృష్ణ, టౌన్ బీసీ సెల్ అధ్యక్షుడు అట్ల తిరుపతి రావు, సొసైటీ డైరెక్టర్ ఒరుగు వెంకటేశ్వరరావు, టౌన్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గుండు బోయిన రమణ, ఎస్ ఎల్ సి చైర్మన్ రవీంద్ర, బీసీ నాయకులు వైకుంఠం, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా మిల్క్ యూనియన్ 6 సంవత్సరాల కాలంలో అనూహ్య అభివృద్ధి : చైర్మన్ చలసాని ఆంజనేయులు






**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 26 (వార్తాప్రభ) :** కృష్ణా మిల్క్ యూనియన్ 35 వ పాలకవర్గ సమావేశం శుక్రవారం హనుమాన్ జంక్షన్ లోని కాకాని కళ్యాణ మంటపం లో చైర్మన్ చలసాని ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తన సారథ్యంలో గత ఆరు సంవత్సరములలో కృష్ణా మిల్క్ యూనియన్ సాధించిన వృద్ధి గణ0కాలు 2025-2026 ఆర్థిక సంవత్సరములో 1850 కోట్ల వార్షిక టర్నోవర్ లక్ష్యంగా కృష్ణామిల్క్ యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. పాడి రైతుల అభివృద్ధి లక్ష్యంగా భవిష్యత్ ప్రణాళికలు మరియు కార్యాచరణ చంద్రన్న సామూహిక గోకులం (పశువులు హాస్టల్స్) మన ఉమ్మడి కృష్ణా జిల్లాలో "మన పాలు మన ఆరోగ్యం" అనే భావనతో గేదెలను పెంచుకోవాలనే ఆసక్తి ఉన్న వారు చాలామంది ఉన్నారని అయితే పశుపోషణ చేయడానికి కావలసిన వనరులు లేకపోవడము వలన వారు బయట నుంచి పాలను కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని మార్చేందుకు, కృష్ణామిల్క్ యూనియన్ తనవంతు కృషి చేస్తుందని చెప్పారు .ప్రత్యేక శ్రద్ధ చూపుతూ,పాడి అభివృద్ధిని ప్రోత్సహించేందుకు ఆధునిక సామూహిక గోకులములను ఏర్పాటు చేసే ఈ వినూత్న కార్యక్రమాలను ప్రారంభించినట్లు చలసాని తెలిపారు. నందిగామ మండలం మునగచర్ల గ్రామం రైతులతో చర్చించి,పాడిపై అభిరుచి ఉన్న రైతులను గుర్తించి వారికి కృష్ణా మిల్క్ యూనియన్ తోడ్పాటును అందించటం తో పాటు కె డి సి సి బ్యాంక్ చైర్మన్ నెట్టం రఘురామ్ ప్రోత్సాహంతో 22 మంది రైతులకు 22 గేదెలను కొనుగోలు చేసి " చంద్రన్న సామూహిక గోకులం" ను అధునాతనముగా ఏర్పాటు చేసుకు న్నట్లు. వీటి ద్వారా: గేదెల సమూహ నిర్వహణ ద్వారా పని మరియు వ్యయముల భారం తగ్గించడం గేదెల కు మంచి పశుపోషణ అందించడం ద్వారా ఆరోగ్యం మెరుగుపరచడం అలాగే రైతులకు ఆదాయం పెంపొందించడం. ఈ పశువులు హాస్టల్స్ కు అనుబంధముగా బహుళజాతి పశుగ్రాసం అయినటువంటి సూపర్ నేపియర్ మరియు హెడ్జ్ లూసర్న్ పెంచడానికి మునగచెర్ల గ్రామానికి సంబంధించిన శ్రీ ఆంజనేయస్వామి దేవుడి మాన్యం 11.2 ఎకరాలు లీజుకి తీసుకొని పశుగ్రశాలను పెంచి పాడి రైతుల గేదెలకు అందించడం వలన మంచి పశుపోషణ అందడం తద్వారా రైతులకు దాణా ఖర్చు తగ్గి ఆదాయము పెంచే విధముగా మరియు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనను అనుసరించి మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పి4 కార్యక్రమం లో భాగముగా లోన్ ద్వార గేదెలను కొనుగోలు చేసి, పి4 కు అర్హులైన పాడి రైతులకు కృష్ణామిల్క్ యూనియన్ తరుపున లోన్ పైన వడ్డీ మాఫీ చేయబడుతుంది. ఈ పశువుల హాస్టల్ రాష్ట్రం లోనే ఒక నమూనాగా నిలిస్తుంది. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని అన్ని మండలాల్లో పశువుల హాస్టల్స్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాము. మేలు జాతి పశు అభివృద్ధి మేలు జాతి పశు సంపద అభివృద్ధికై మేలు జాతి వీర్యం ను సబ్సిడీ పై కృష్ణా మిల్క్ యూనియన్ లోని అందరి పాడి రైతుల పశువులకు సరఫరా చేయడం జరుగుతుంది. మేలు జాతి పశు సంపద అభి వృద్ధి వలన భవిష్యత్తులో పాల ఉత్పత్తి గననీయంగా పెరుగుతుంది. ఈ చర్యల వలన జిల్లాలో కృష్ణామిల్క్ యూనియన్ మేలు జాతి పశువులను అభివృద్ధి చేయగలిగాము .తద్వారా భవిష్యత్తులో మరింత పాల దిగుబడి సాదిస్తాము Sex Sorted Semen %ప్రభుత్వ పథకంలో భాగంగా సరఫరా చేసే లింగ నిర్ధారిత వీర్యం (పెయ్యి దూడల వీర్యం) డోస్ కు ధర రూ.150 కాగా, ఉమ్మడి కృష్ణా జిల్లా లో రూ.100 సబ్సిడీ ని కృష్ణా మిల్క్ యూనియన్ భరిస్తూ జాతి కేవలం కృష్ణా మిల్క్ యూనియన్ కి పాలు పోసే పాడి రైతులకే కాకుండా ఉమ్మడి కృష్ణా జిల్లా లోని అందరి పాడి రైతుల పశువులకు కేవలం రూ.50కి అందించుటకు శ్రీకారం చుట్టిన కృష్ణా మిల్క్ యూనియన్. ఈ చర్య భవిష్యత్తులో పాడి రైతుల ఉత్పాదకతను పెంచి, స్థిరమైన గ్రామీణ జీవికను నిర్ధారించడంలో సహాయపడుతూ, వారి ఆర్థిక స్థితిగతుల పరిపుష్టికి మార్గం సుగమం చేస్తుందని మేము గట్టిగా విశ్వసిస్తున్నాం ఇది గౌరవనీయ సీఎం గారి P4 కార్యక్రమ లక్ష్యాలతో పూర్తిగా అనుసంధానమై ఉంటుంది అని తెలిపారు. మేలు జాతి పశు గ్రాసాలు సూపర్ నెపియర్ ( గింజ జాతి - NON LEGUME), జ్యూరి ( గింజ జాతి - NON LEGUME) మరియు హెడ్జ్ లూసర్న్ (కాయ జాతి - LEGUME) సాగును కృష్ణా మిల్క్ యూనియన్ ప్రోత్సహిస్తుంది. రోజుకి సగటున 6 లీటర్ల పాలిచ్చే పశువుకి 15 కేజీలు సూపర్ నెపియర్/ జ్యూరి పశుగ్రాసము మరియు ఐదు కేజీల హెడ్జ్ లూసర్న్ (3 :1 నిష్పత్తి లో) అందించిన ఎడల, మరి ఏ ఇతర దాణా ను వాడవలసిన అవసరం లేకుండా అన్ని పోషక విలువలు పశువు కు అందించడం తో పాటుగా దాణా ఖర్చులను ఘననీయంగా తగ్గించవచ్చును. ఈ జ్యూరీ పశు గ్రాసం పామ్ ఆయిల్ మరియు మామిడి తోటల లో కూడ అంతర పంటగా సాగు చేసే వేసులు బాటు వున్న అధిక పోషక విలువులు కలిగిన గింజ జాతి పశు గ్రాసం. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రభుత్వ భూములు మరియు కౌలు భూములలో పశు గ్రాస క్షేత్రాల సాగుకు కృష్ణా మిల్క్ యూనియన్ శ్రీకారం చుట్టింది. పశు సంక్షేమానికి గత ఆర్థిక సంవత్సరం లో 15 కోట్లు కృష్ణామిల్క్ యూనియన్ ఖర్చు చేయటం జరిగింది. పాడి రైతు సంక్షేమ కార్యక్రమములు మొత్తము (పథకము ప్రారంభము నుండి ఇప్పటివరకు )1 కళ్యాణమస్తు 3500 2 క్షీర బంధు 2000 3 ప్రతిభ 15 కళ్యాణమస్తు - పాడి రైతు కుటుంబంలో వివాహ శుభకార్యమునకు - 20 వేలు విలువ గల బంగారు నాణెం బహుకరణ క్షీర బంధు- పాడి రైతు మరణించిన యెడల ఆ పాడి రైతు కుటుంబంకు ఆర్థిక చేయూత ప్రతిభ - పాడి రైతు కుటుంబంలో పిల్లల ఉన్నత విద్య కొరకు ఆర్థిక చేయూత ద్వాక్రా ఉత్పత్తులకు చేయూత భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యంతో నాణ్యమైన ద్వాక్రా ఆహార ఉత్పత్తులను కృష్ణా మిల్క్ యూనియన్ ద్వారా మార్కెటింగ్ చేసి, ద్వాక్రా మహిళల అభ్యున్నతికి పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి కృష్ణా మిల్క్ యూనియన్ కృషి చేస్తుందని చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. సర్వ సభ్య సమావేశం సందర్భాముగా సంఘ అధ్యక్షుల సమక్షంలో ఈ దిగువ తెల్పిన నూతన ఉత్పత్తుల అవిష్కరణ చేశారు. కాజు కట్లి , క్రీమ్ బన్స్ - బన్ మస్కా భవిష్యత్తులో వినియోగ దారుల అభిరుచులకు అనుగుణంగా మరిన్ని నాణ్యమైన ఉత్పత్తుల అందించుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం డి కొల్లి ఈశ్వర బాబు, సొసైటీ అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188